
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
గుంటూరు జిల్లా వార్తలు
3
మంగళవారం 6 ఫిబ్రవరి 2024





బాపట్ల : జమ్ములపాలెం రోడ్డులో జరుగుతున్న మెడికల్ కళాశాల నిర్మాణ పనులు

పునాదులకే.. సంబరాలా?

- మెడికల్ కళాశాల శంకుస్థాపనకు రెండేళ్లు దాటాయి..
- 2023 చివరికల్లా పూర్తి చేస్తామన్న పాలకుల మాటలు ప్రగల్భాలే
- పునాదుల దశలోనే వైద్య కళాశాల పనులు
- 2025 - 26కల్లా అందుబాటులోకి అంటూ కొత్త పల్లవి
- కేటాయించిన స్థలం మీద పలు ఆరోపణలు

శంకుస్థాపనలప్పుడు ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించడం.. తర్వాత వాటిని అటకెక్కించడం ప్రస్తుత ప్రభుత్వానికి వెన్నతో పెట్టిన విద్యలా తయారైంది. 2021 మే చివరన పల్నాడు జిల్లా బ్రాహ్మణపల్లి సమీపంలో, బాపట్ల పట్టణ శివారులోని జమ్ములపాలెం రోడ్డులో మెడికల్, నర్సింగ్ కళాశాలలతో పాటు టీచింగ్ హాస్పటల్‌కు సీఎం జగన్ వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. రెండేళ్లలోపు మెడికల్ కళాశాల, ఆసుపత్రి పూర్తి చేస్తామని ఆనాడు ఎంతో గొప్పలు చెప్పినా అవి ఆచరణలో కనిపించడం లేదు. నిర్మాణ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. శంకుస్థాపన చేసిన తర్వాత రెండేళ్ల వరకు అటువైపు పాలకులు కన్నెత్తి చూడలేదు. ఆరు నెలల క్రితం నుంచే వాటి పనులు ప్రారంభించారు. ప్రస్తుతానికి ఫిల్లర్ల దశలో మెడికల్ కళాశాల పనులు ఉన్నాయి. ఇప్పుడు 2025 - 26 కల్లా మెడికల్ కళాశాల సేవలను అందుబాటులోకి తెస్తామనే మాటలు చెబుతూ ఎన్నికల సమీపిస్తున్న వేళ మరో గారడీకి తెరలేపారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

30 శాతమే పనులు పూర్తి..

పిడుగురాళ్ల, ఫిబ్రవరి 5: పల్నాడు జిల్లా బ్రాహ్మణపల్లి సమీపంలో మెడికల్ కళాశాల నిర్మాణ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. మెడికల్ కళాశాల మొత్తం రెండున్నర లక్షల చదరపు అడుగులలో నాలుగు బ్లాక్‌లలో నిర్మాణాలు చేయాల్సి వుండగా శ్లాబులు పూర్తయ్యాయి. మూడు బ్లాక్‌లలో పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. మెడికల్ ఆసుపత్రి నిర్మాణం కూడా ఆరు బ్లాక్‌లుగా విభజించగా ఐదు బ్లాక్‌లు కొంతమేర పనులు పూర్తయ్యాయి. మొత్తం మీద మెడికల్ కళాశాల, ఆసుపత్రి భవన నిర్మాణాలు రెండు సంవత్సరాల 8 నెలలకు 30 శాతమే పూర్తయ్యాయి. మొత్తం భవనాలకు శ్లాబులు వేయగా లోపల పార్టీషియన్‌లు, ఇంకా కొంతపని చేయాల్సి వుంది. ఈ ఏడాది ఆఖరు నాటికి పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నప్పటికీ 30 శాతం పనులు చేసేందుకే మూడేళ్లు గడిస్తే మిగిలిన 70శాతం పనులు చేసేం దుకు ఇంకెన్నేళ్లు పడుతుందో. మెడికల్ కాలేజి ముందుభాగం వరకు త్వరితగతిన మొక్కుబడిగా పనులు పూర్తిచేసి రంగులు వేస్తున్నారు. ఎన్నికల కోడ్ రాకమునుపే వర్చువల్ విధానంలో మెడికల్ కళాశాలను సీఎం జగన్‌చే ప్రారంభించేం దుకు నేతలు సన్నద్ధమవుతున్నారు.



పిడుగురాళ్ళ: బ్రాహ్మణపల్లి సమీపంలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాల

బాపట్ల, ఫిబ్రవరి5(ఆంధ్రజ్యోతి): మూడేళ్ల కిందట బాపట్ల, పల్నాడు జిల్లాల్లో మెడికల్ కాలేజీల నిర్మాణాలకు సీఎం జగన్ వర్చువల్ విధానంలో శంకుస్థాపనలు చేశారు. ప్రభుత్వం అందుబాటులోకి తెస్తానన్న మెడికల్ కళాశాల అందుబాటులోకి రాకపోవడంతో ప్రజలకు అత్యవసర వైద్యం కష్టాలు తప్పడం లేదు. బాపట్లలోని ఏరియా ఆసుపత్రిలో అత్యవసర వైద్యానికి కావాల్సిన సదుపాయాలు, నిపుణులైన డాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో ప్రాణాలొదులుతున్న వారి సంఖ్య ఇటీవల కాలంలో పెరిగింది. గతేడాది టెన్త్ మూల్యాంకనం కోసం బాపట్ల వచ్చిన ఉపాధ్యాయుడు గుండెపోటుతో మరణించగా తొలుత అతనిని ఏరియా ఆస్పత్రికే తీసుకెళ్లారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు రిఫర్ చేయగా మార్గ మధ్యంలోనే ఆయన ప్రాణాలు కోల్పోయారు. సకాలంలో వైద్యం అంది ఉంటే ఆ ఉపాధ్యాయుడు బతికేవారని అభిప్రాయం అప్పుడు వ్యక్తమైంది. ప్రాణాపాయ సమయాల్లో బాపట్లలో వైద్యం అందకపోవడంపట్ల బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

శంకుస్థాపన చేసిన వెంటనే..

మెడికల్ కళాశాలకు శంకుస్థాపన చేసిన వెంటనే పనులు మొదలుపెట్టి ఉంటే ఈ పాటికే ప్రజలకు సేవలు అందుబాటులోకి వచ్చేవని, కానీ ప్రభుత్వం రెండేళ్ల పాటు నిర్మాణం ఊసే ఎత్తలేదని ప్రజలు మండిపడుతున్నారు. పెరిగిన వైద్య అవసరాలకు తగ్గట్లు బాపట్లలో సదుపాయాలు లేవని, ఏరియా ఆసుపత్రిని జిల్లా వైద్యశాలగా మార్చే అంశం మీద కూడా పాలకులు దృష్టిపెట్టకుండా మెడికల్ కళాశాల అందుబాటులోకి వస్తోందంటూ మోసపూరిత ప్రకటనలకే పరిమితమయ్యారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గడచిన ఆరు నెలల నుంచి మెడికల్ కళాశాల పనుల్లో కదలిక ప్రారంభమైంది. అంతకు ముందు వరకు అతీగతీ లేదు. ఎన్నికలు సమీపిస్తుండడంతో ప్రజల నుంచి వచ్చే విమర్శలు తప్పించుకోవడానికే పనులు మొదలుపెట్టారని చిత్తశుద్ధి ఉంటే ప్రారంభించిన సంవత్సరంలోనే నిర్మాణం చేపట్టేవారనే అభిప్రాయాన్ని ప్రజలు వ్యక్తం చేయడం గమనార్హం.



పునాదుల్లోనే జమ్ములపాలెం రోడ్డులో జరుగుతున్న మెడికల్ కళాశాల నిర్మాణ పనులు

కేటాయించిన స్థలంపై ఆరోపణలు

మెడికల్ కళాశాల నిర్మాణం కోసం బాపట్ల పట్టణ శివారులోని జమ్ములపాలెం రోడ్డులో 50 ఎకరాల స్థలం కేటాయించారు. ఓ దాత విరాళంగా ఆ భూమిని ఇచ్చారని చెబుతున్నారు. అదంతా అసైన్డ్ భూమిగా ప్రభుత్వ రికార్డుల్లో నిక్షిప్తమై ఉంది. ఆ భూమే అసైన్డ్ అయినప్పుడు చేతులు మార్చుకున్న వ్యక్తి వాటిని వితరణగా ఇవ్వడమేంటో అన్నదానికి ప్రభుత్వమే సమాధానం చెప్పాలి. ఈ భూమి కేటాయింపులో రియల్ ప్రయోజనాలే ఎక్కువగా పని చేశాయనే విమర్శలు ఉన్నాయి.

ప్రతిబంధకంగా ఎన్‌ఎంసీ ఆంక్షలు

ప్రభుత్వం సకాలంలో మెడికల్ కళాశాల నిర్మాణం చేపట్టకపోవడం వల్ల కొత్త చిక్కు కూడా వచ్చిపడింది. ప్రతి పదిలక్షల జనాభాకు 100 ఎంబీబీఎస్ సీట్లు మాత్రమే ఉండాలన్న జాతీయ వైద్య కమిషన్(ఎన్‌ఎంసీ) నిబంధనలు భవిష్యత్తులో ప్రారంభించబోయే వైద్య కళాశాలలకు గొడ్డలి పెట్టు కానుంది. మరో మూడేళ్లలో వీటి నిర్మాణం పూర్తయినా ఎన్‌ఎంసీ కొత్తగా తీసుకొచ్చిన ఆంక్షల వల్ల తరగతులు ప్రారంభం కావడం కూడా కష్టమేననే అభిప్రాయాన్ని నిపుణులు వ్యక్త చేస్తున్నారు. ఇన్ని బాలారిష్టాలను దాటి బాపట్లలో మెడికల్ కళాశాల సేవలు అందుబాటులోకి రావాలంటే ఇంకెన్నాళ్లు ఎదురు చూడాలో అని ప్రజానీకం వాపోతోంది.



కొలువుల బేరం!

- ఎయిడెడ్ పోస్టుకు రూ.లక్షల్లో చెల్లింపు..
- కోర్టును ఆశ్రయించిన కొందరు ఉపాధ్యాయులు
- పోస్టుల క్లియరెన్స్ ఇవ్వని ప్రభుత్వం
- పోస్టులకు లక్షలు ముట్టచెప్పిన అభ్యర్థుల్లో ఆందోళన
- యాజమాన్యాల పరిస్థితి అంతే..

కొన్నవారిలో కలవరం

గుంటూరు(విద్య), ఫిబ్రవరి 5: జిల్లాలో ఎయిడెడ్ పాఠశాలల్లో టీచర్ పోస్టుల కోసం లక్షలు చెల్లించిన అభ్యర్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఒకవైపు పోస్టుల భర్తీలో రోస్టర్‌కు విరుద్ధంగా అక్రమాలు జరిగాయని అనేకమంది అభ్యర్థులు ఇప్పటికే కోర్టులను ఆశ్రయించారు. మరోవైపు పోస్టుల భర్తీలో ప్రభుత్వ నిబంధనలు పాటించ లేదని, విచారణ కోసం ఏర్పాటు చేసిన కమిటీ పనితీరుపై అభ్యర్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

తూతూమంత్రంగా పరీక్షల నిర్వహణ..

జోన్-3 (గుంటూరు, ప్రకాశం, నెల్లూరు) పరిధిలోని దాదాపు 30పైగా ఎయిడెడ్ పోస్టుల భర్తీకోసం యాజమాన్యాలు కొద్దిరోజుల క్రితం నోటిఫికేషన్లు జారీ చేశాయి. కోర్టు ఆదేశాల్ని బూచిగా చూపి నిబంధనలకు విరుద్ధంగా భర్తీకి నోటిఫికేషన్స్ ఇచ్చాయి. ఒక్కో పోస్టుకు రూ.25 లక్షల నుంచి రూ.30లక్షలు వసూలు చేసి ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం అభ్యర్థులకు తూతూ మంత్రంగా పరీక్షలు నిర్వహించారనే ఆరోపణలు ఉన్నాయి. కొన్ని యాజమాన్యాలు ఒక్కో పోస్టుకు ముగ్గురు నలుగురి వద్ద డబ్బులు వసూలు చేసి ఒక్కరికే పోస్టు ఇస్తామని తేల్చారు. దీనిపై అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తుండగా మరి కొంతమంది కోర్టును ఆశ్రయించారు. మరోవైపు ఎయిడెడ్ పాఠశాలల్లో రోస్టర్ నిబంధనలు పాటించకుండా చేసిన పోస్టుల భర్తీపై విచారణకు డైరెక్టర్ స్థాయిలో కమిటీని ఏర్పాటు చేశారు. అయితే నెలరోజులు గడుస్తున్నా కమిటీ విచారణలో వేగం కనిపించక పోవడంతో అభ్యర్థుల్లో ఆందోళన మొదలైంది.

డీఈవో కార్యాయలం చుట్టూ ప్రదక్షిణలు..

ఎయిడెడ్ పోస్టుల భర్తీ కోసం కొంతమంది అభ్యర్థులు యాజమాన్యాలకు భారీమొత్తంలో డబ్బులు చెల్లించారు. గుంటూరు నగరంలోని మూడు పాఠశాలల్లో ఉన్న 14 పోస్టులకు ఒక్కో పోస్టుకు రూ.30లక్షలు చొప్పున దాదాపు రూ.5కోట్లు పైనే చేతులు మారినట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. ఇందులో ఆర్జేడీ, విద్యాశాఖలోని ఇద్దరు కీలక అధికారులకు పోస్టుకు రూ.2 లక్షలు యాజమాన్యాలు చెల్లించాయి. ఒక అధికారి తన వాటా రూ.32లక్షలు కడపలో తన బినామీకి ముట్టచెప్పేలా ఏర్పాట్లు చేసుకోగా, మరో అధికారి ప్రకాశం జిల్లా నుంచి కథ నడించారు. మరోవైపు ద్వితీయ, తృతీయ శ్రేణి అధికారులకు నగరంలోని ఓ బ్యూటీపార్లర్‌ను వేదికగా చేసుకుని ఒక్కో పోస్టుకు రూ.75వేల నుంచి రూ.50 వేలు యాజమాన్యాల నుంచి వసూలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఇన్ని పాట్లు పడి అధికారులకు డబ్బులు చెల్లించిన యాజమాన్యాల పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుక చందంగా మారింది. చివరకు పోస్టుల భర్తీకి ప్రభుత్వ నుంచి క్లియరెన్స్ రాకపోవడంతో ఇటు యాజమాన్యాల్లో అటు డబ్బులు చెల్లించిన అభ్యర్థుల్లో ఆందోళన మొదలైంది. కోర్టులో వేసిన కేసులు తేలిన తరువాతే భర్తీకి అవకాశం ఉంటుంది. ఇంకోవైపు అక్రమాలపై ఏర్పాటు చేసిన విచారణ కమిటీ తమ నివేదిక ఇవ్వాల్సి ఉంది. ఇదీ ఎప్పటికి తేలుతుందో తెలియక డబ్బులిచ్చిన అభ్యర్థులు నిత్యం డీఈవో, ఆర్జేడీ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

రుణ భారం ఉసురు తీసింది

- భర్త, పిల్లలకు టీలో ఎలుకల మందు కలిపి ఇచ్చిన తల్లి
- తాను కూడా ఆత్మహత్యాయత్నం
- చికిత్స పొందుతూ ఇద్దరు చిన్నారుల మృతి
- మాచర్ల మండలం నారాయణరెడ్డిపురంలో ఘటన



మాచర్ల, ఫిబ్రవరి 5: అప్పులు ఓ కుటుంబంలో చిచ్చుపెట్టాయి.. పొలం అమ్మి అప్పులు తీర్చుకుందామని భర్త చెప్పగా భార్య అందుకు అంగీకరించలేదు.. ఈ క్రమంలో దంపతులు తరచూ గొడవలు పడుతున్నారు.. కాగా ఆదివారం మధ్యాహ్న సమయంలో భర్త, పిల్లలకు టీలో ఎలుకల మందు కలిపి తాగించడమేగాక తాను కూడా తాగింది. ఈ ఘటనలో ఇద్దరు చిన్నారులు మృతి చెందారు.

వివరాల్లోకి వెళితే.. మండలంలోని నారాయణరెడ్డి పురానికి చెందిన రమావత్ రవినాయక్, తెలంగాణ రాష్ట్రం దామరచర్ల రాష్ట్రం నరసాపురానికి చెందిన వసంత భార్యాభర్తలు. వీరికి రమావత్ భానుప్రకాష్(12), కార్తీక్ ప్రకాష్, రెండున్నరేళ్ల కవలలు ఈశ్వర్, ఉమేశ్వర్‌లు సంతానం. వీరంతా నారాయణరెడ్డిపురంలో ఉంటు న్నారు. రవినాయక్ హైదరాబాద్‌లో ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తూ వారానికోమారు నారాయణ రెడ్డిపురం వస్తూ వెళ్తుంటాడు. అయితే అప్పులు పెరిగిపోవడంతో తమకున్న ఐదెకరాల పొలంలో రెండు ఎకరాలు అమ్మి అప్పులు తీర్చుదామని భార్యతో రవినాయక్ అన్నారు. ఇందుకు ఆమె అంగీకరించలేదు. దీంతో భార్యాభర్తలు కొద్ది రోజులుగా తర చూ గొడవలు పడుతున్నారు. ఈ క్రమంలో వసంత ఆది వారం మధ్యాహ్నం సమయంలో భర్తతోపాటు కుమారులు భానుప్రకాష్, ఈశ్వర్, ఉమేశ్వర్‌లకు టీలో ఎలుకల మందు కలిపి ఇచ్చింది. సాయంత్రానికి ముగ్గురు పిల్లలు వాంతులు చేసుకోవడంతో మాచర్ల పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం పిల్లలతో కలిసి భార్యాభర్తలు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు చేరుకున్నారు. ఈలోగా భార్యాభర్తలకు కూడా వాంతులు అవుతుండడంతో రవికుమార్ తన భార్య వసంతను నిలదీశాడు. దీంతో వసంత జరిగిన విషయమంతా చెప్పింది. దీంతో ఆ ఐదుగురిని నరసరావుకుపేటకు వైద్యులు రిఫర్ చేశారు. మార్గ మధ్యంలో ఈశ్వర్ మరణించాడు. పరిస్థితి విషమంగా ఉండడంతో భానుప్రకాష్‌ను నరసరావుపేట నుంచి నల్గొండకు రిఫర్ చేశారు. మార్గమధ్యంలో భానుప్రకాష్ కూడా మరణించాడు. కాగా భార్యాభర్తలు, ఉమేశ్వర్ నరసరావుపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే ఏడేళ్ల కార్తీక్ ప్రకాష్ అమ్మమ్మ ఊరైన నరసాపురంలో ఉంటున్నాడు. దీనిపై విజయపురిసౌత్ ఎస్‌ఐ కొండారెడ్డి కేసు నమోదు చేశారు.

నిరుద్యోగులకు..నిరాశే

- డిజిటల్ సంకల్పం.. అటకెక్కింది
- ఒక్క వైఎస్ఆర్ డిజిటల్ లైబ్రరీ పూర్తి కాలేదు...

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)


పల్లె సీమల్లో సాంకేతిక విప్లవం తీసుకు రావాలని ప్రభుత్వం రెండేళ్ల కిందట నిర్ణ యించింది. ప్రాథమిక స్థాయి నుంచి ఉన్న త విద్య అభ్యసించే విద్యార్థులకు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు అవ సరమైన విద్యాసామగ్రిని అందుబాటులోకి తీసుకురా వాలని సంకల్పించింది. సాఫ్ట్ వేర్ రంగంలో ఉద్యోగాలు చేస్తున్న యవత కు వేగంగా పనిచేసే అపరిమిత ఇంటర్‌నెట్ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని గొప్పగా ప్రకటించింది. ఇందుకు అవసరమైన భవనాల నిర్మాణం చేపట్టింది. వీటి నిర్మాణం అడుగు ముందుకు పడ లేదు. నిధుల కొరతతో పనులు నిలిచి పోయాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఒక్క భవననిర్మాణం పూర్తి కాలేదని సదరు శాఖ గణాంకాలు తెలియజేస్తున్నాయి.

నిర్మాణాల్లో ఎటువంటి కదలిక లేదు..

ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద కేంద్ర ప్రభుత్వ నిధులు రూ.26.28 కోట్లతో 165 చోట్ల వైఎస్ఆర్ డిజిటల్ గ్రంథాలయ భవనాలు నిర్మించాలని నిర్ణయించారు. పంచాయతీరాజ్ శాఖకు నిర్మాణ బాధ్యతలను అప్పగించారు. ఒక్కో గ్రంథాలయం రూ.16 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయాలని అంచనాలను రూపొందించారు. సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో భవనాల నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ప్రతి కేంద్రానికి మూడు కంప్యూటర్లు, ప్రింటర్, స్కానింగ్, నిరంతరం ఇంటర్‌నెట్ సేవలు, ఇన్వర్టర్లు, అభ్యర్థులకు కావాల్సిన స్టడీ మెటీరియల్, దిన, వార పత్రికలు అందు బాటులో ఉంచాలని ప్రభుత్వ సంకల్పం అటకెక్కింది. కనీసం ఒక్క భవనం కూడా పూర్తికాలేదు. ఒక్క లక్ష రూపాయలు కూడా ఖర్చు చేయలేదు. నిర్మాణ పనుల్లో ఎలాంటి కదలిక లేదు. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది.

నిలిచిన భవనాల నిర్మాణం..

పల్లె చెంతకు సాంకేతిక సేవలౌ స్థాయని ఆశించిన విద్యార్థులు, నిరుద్యోగ యువతకు నిరాశే మిగిలింది. డిజిటల్ గ్రంథాలయ భవనాల నిర్మాణం విషయంలో తొలుత హడావుడి చేసిన అధికార యంత్రాంగం నిధుల కొరతతో మిన్నకుంది. ఉపాధి పథకం కింద కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించడంతోనే భవనాల నిర్మాణం నిలిచిపోయిందని చెప్పవచ్చు. ఇప్పట్లో ఈ పనులు చేపట్టే పరిస్థితి లేదని తెలుస్తోంది. మూడు దశల్లో 2023 జూన్ నాటికి నిర్మాణాలు పూర్తి చేయాలని నిర్ణయించినా సాధ్యం కాలేదు.



- కన్న కూతురిని బలవంతంగా వ్యభిచార రొంపిలోకి..
- ఇద్దరు భర్తలను వదిలి మరొకరితో సహజీవనం
- ప్రియుడి మోజులో, మద్యం మత్తులో నీచపు పనులు
- వ్యభిచారం చేసి సంపాదించి తమను పోషించాలని ఒత్తిడి
- కూతురి వరసయ్యే బాలికపైనా ప్రియుడి లైంగిక దాడి
- గతంలో ఇదే తరహాలో పెద్ద కూతురిపైనా వేధింపులు
- ఇంటి నుంచి పారిపోయి అక్క వద్దకు చేరిన బాలిక
- తల్లి వద్ద ఉన్న మరో చెల్లెలి పరిస్థితిపై ఆందోళన
- ఎస్పీ కార్యాలయాన్ని ఆశ్రయించిన అక్కాచెల్లెళ్లు

ఇదేమి కసాయితనం తల్లీ!

గుంటూరు, ఫిబ్రవరి 5: మానవత్వం మంటగలిసేలా.. సభ్య సమాజం సిగ్గుపడేలా.. తన కడుపున పుట్టిన బిడ్డల పట్లే ఓ తల్లి అత్యంత అమానుషంగా, నీచంగా వ్యవహరిస్తున్న తీరు విస్మయం కలిగిస్తోంది. ఇప్పటికే ఇద్దరు భర్తలను మార్చి.. మూడో వ్యక్తితో సహజీవనం చేస్తున్న ఆమె.. మొదటి ఇరువురు భర్తలకు పుట్టిన ఆడ బిడ్డలపై అమానుషంగా ప్రవర్తిస్తోంది. వ్యభిచారం చేసి తనను, తన ప్రియుడ్ని పోషించాలంటూ బలవంతంగా ఆ పిల్లలను వ్యభిచారంలోకి దించింది. ప్రియుడి కోరిక కూడా తీర్చాలంటూ వేధించ సాగింది. తండ్రి వరసయ్యే అతడు కూడా బాలికపై లైంగిక దాడికి దిగాడు. తాము చెప్పినట్టు మాట వినడం లేదని బాలిక ప్రైవేటు అవయవాలపై కాల్చి వాతలు పెట్టారు. తల్లి, ఆమె ప్రియుడి వేధింపులు తట్టుకోలేని ఆ బాలిక.. ఇంటి నుంచి పారిపోయి తన అక్క వద్దకు చేరింది. అయితే ఆ కసాయి తల్లి వద్ద మరో పదకొండేళ్ల చెల్లెలు, తొమ్మిదేళ్ల తమ్ముడు ఉన్నారు. ఆ బాలికను కూడా తనలాగే చేస్తుందేమోనని ఇరువురు అక్కలూ భయాందోళన చెందుతూ సోమవారం ఎస్పీ కార్యాలయంలో స్పందనను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గుంటూరు కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని నెహ్రూనగర్ ప్రాంతానికి చెందిన ఓ మహిళకు గతంలో ఓ వ్యక్తితో వివాహం జరిగింది. వారికి ఓ కుమార్తె జన్మించింది. భార్యాభర్తల మధ్య మనస్పర్థలు రావడంతో భర్తను వదిలి కూతురితో ఆమె వేరుగా ఉంది. తర్వాత మరో వ్యక్తిని పెళ్లి చేసుకుంది. రెండో భర్తకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు పుట్టారు. ఇదిలా ఉంటే తమకు పుట్టిన ముగ్గురు సంతానంలో రెండో కుమార్తె అయిన పసిపిల్ల పట్ల రెండో భర్త అసభ్యంగా ప్రవర్తించాడంటూ అప్పట్లో తల్లి ఫిర్యాదు చేయడంతో ఈ వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనమైంది.. భర్తపై కేసు నమోదయింది. అనంతరం రెండో భర్తను కూడా వదిలేసి, ఆరేళ్లుగా ఆమె మరో వ్యక్తితో సహజీవనం చేస్తోంది. ఈ నేపథ్యంలో.. మొదటి భర్త కుమార్తెకు చిన్న వయసులోనే పెళ్లి చేశారు. ఆమెకు తన భర్త నుంచి వేధింపులు ఎదురవగా, తల్లి వారిద్దరినీ విడదీసి తన వద్దకు తీసుకొచ్చేసింది. మొత్తం నలుగురు పిల్లలనూ స్కూలుకు పంపకుండా చితకబాది బలవంతంగా కూలి పనులకు పంపుతుండేది. ఈ క్రమంలో పెద్ద కుమార్తె ఓ యువకుడిని ప్రేమించి పెళ్లి చేసుకుని వెళ్లిపోయింది. ఇక, రెండో భర్తకు పుట్టిన ముగ్గురు సంతానంలో మొదటి కుమార్తెకు ఏడాది క్రితం 14 ఏళ్ల వయసులో విజయవాడకు చెందిన ఓ యువకుడితో వివాహం చేశారు. భార్యాభర్తల మధ్య స్వల్ప వివాదం తలెత్తగా.. వారికి సర్ది చెప్పకపోగా, కూతుర్ని బలవంతంగా తన ఇంటికి తెచ్చుకుంది. మైనర్ అయిన కూతురికి పెళ్లి చేయడమే కాకుండా, వారి కాపురాన్ని చెడగొట్టి తన వద్దకు తెచ్చుకొన్న ఆమె.. కూతురిని వ్యభిచార రొంపిలోకి దింపింది. అంతేగాక తన ప్రియుడి కోరిక కూడా తీర్చాలని వేధించేది. ఈ క్రమంలో ప్రియుడు లైంగిక దాడికి పాల్పడ్డాడు. మద్యానికి అలవాటు పడిన తల్లి ఆ మత్తులో తన ప్రియుడి కోరిక తీర్చాలని ఒత్తిడి చేస్తూ బాలిక వినకపోవడంతో ఆమె ప్రైవేటు అవయవాలపై కాల్చి వాతలు పెట్టింది. వేధింపులు తట్టుకోలేక ఆ బాలిక సమీపంలో ఉంటున్న తన అక్క వద్దకు వెళ్లి తలదాచుకుంది. అయితే, బాలికను తమతో పంపాలని, లేదంటే మీ కాపురం తీస్తామని తీవ్రస్థాయిలో బెదిరించారు. కాగా, తన చెల్లెలు(11), తమ్ముడు(9) ఇంకా తల్లి వద్దే ఉంటున్నారని, చెల్లిలి పరిస్థితి కూడా తమ లాగే తయారవుతుందేమోనని ఆ అక్కాచెల్లెళ్లు భయపడుతున్నారు. తమపట్ల కర్కశంగా, నీచంగా ప్రవర్తిస్తున్న తమ తల్లితో పాటు ఓ ప్రైవేటు బ్యాంకులో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్న ఆమె ప్రియుడి నుంచి రక్షణ కల్పించాలని వారు వేడుకున్నారు. తమ నలుగురినీ చదివించలేదని, కనుక కూలి పనులు చేసుకుని జీవనం సాగించేలా తమకు ఆసరా కల్పించాలని వారు ఎస్పీ కార్యాలయంలో ఇచ్చిన ఫిర్యాదులో వేడుకున్నారు.





బిల్డ్ అమరావతి అంటూ వెంకటపాలెం రైతు ధర్నా శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు

మూడు ముక్కల ఆటతో ఏపీ నాశనం

● 1511వ రోజుకు అమరావతి రైతుల ఆందోళనలు

తుళ్ళూరు, ఫిబ్రవరి 5: అమరావతిని నిర్వీర్యం చే సినందుకు అన్నదాత ఉసురు తగలక మానదని 33వేల ఎకరాల భూములు త్యాగం చేసిన రైతులు పేర్కొన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాల సందర్భంగానైనా అమరావతి అభివృద్ధిని కొనసాగించాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేశారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతు కూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనలు సోమవారం నాటికి 1511వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైతు ధర్నా శిబిరాల నుంచి వారు మాట్లాడుతూ రాష్ట్రానికి సంపదనిచ్చే రాజధాని అమరావతిని విస్మరించి మూడు రాజధానులంటూ సీఎం జగన్‌రెడ్డి భ్రష్టు పట్టించారన్నారు. పక్క రాష్ట్రాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే వైసీపీ ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ మాత్రం అట్టడుగుకు వెళ్ళిందన్నారు. ఇటువంటి గడ్డు పరిస్థితిలో విజన్ ఉన్న చంద్రబాబు నాయుడు సీఎం కావాలన్నారు. లేదంటే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో పూర్తిగా వెనకబడిపోతుందన్నారు. మూడు ముక్కల ఆటతో ఏపీని నాశనం చేయవద్దన్నారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. దీపాలు వెలిగించి బిల్డ్ అమరావతి, జై ఆంధ్రప్రదేశ్ అంటూ నినాదాలు చేశారు. రాజధాని 29 గ్రామాలతో పాటు మంగళగిరి, తాడికొండ నియోజకవర్గాల్లో రైతుల ఆందోళనలు కొనసాగాయి.

సీఎం వెళ్తున్నప్పుడు జై అమరావతి నినాదాలు..

సీఎం జగన్‌రెడ్డి వెలగపూడి అసెంబ్లీ సమావేశాలకు వెళ్తున్నప్పుడు బిల్డ్ అమరావతి సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ మందడం రైతు ధర్నా శిబిరంలో రైతులు, రైతు కూలీలు, మహిళలు నినాదాలు చేశారు. పోలీసులు ధర్నా శిబిరం ముందు భారీ సంఖ్యలో మోహరించారు.



బిల్డ్ అమరావతి అంటూ సీఎం వచ్చే సమయంలో మందడంలో నినాదాలు చేస్తున్న రైతులు, మహిళలు

అందరం కలిసి అభివృద్ధికి కృషి చేద్దాం

● టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు
● మక్కెనను మర్యాదపూర్వకంగా కలిసిన జీవీ
● శాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానం

వినుకొండ, ఫిబ్రవరి 5: వినుకొండలో అరాచక పాలన సాగిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడును సాగనంపి అందరం కలిసి వినుకొండ అభివృద్ధికి పాటుపడదామని మాజీ ఎమ్మెల్యే, పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు అన్నారు. వైసీపీకి రాజీనామా ప్రకటించిన మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావును సోమవారం ఆయన కార్యాలయంలో జీవీ ఆంజనేయులు కలిసి టీడీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ మక్కెన మల్లికార్జునరావు ఎమ్మెల్యేగా మంచి అనుభవం ఉందని, కాంగ్రెస్, వైసీపీల్లో పనిచేశారని, ఆయన అనుభవం వినుకొండ అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం టీడీపీ, జనసేన పార్టీలు కలిసి ముందుకు వెళ్తున్నాయని, రాష్ట్రం ఈ ఐదేళ్లల్లో 30 ఏళ్ల వెనక్కి వెళ్లిందని, మళ్లీ రాష్ట్ర, యువత భవిష్యత్ బాగుపడాలంటే చంద్రబాబునాయుడు సీఎం కావాలని అన్నారు. మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ గతంలో పనిచేసిన ఎమ్మెల్యేలు పాలక పక్షంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా వారి గౌరవాలకు ఇబ్బంది కలగకుండా ప్రజాసమస్యలపై పోరాడుతున్న సమయంలో ప్రతిపక్షాలు వారిని గౌరవించడం జరిగిందన్నారు. ప్రస్తుతం వినుకొండలో అలాంటి పరిస్థితులు లేవని, ప్రతిపక్షపార్టీ ప్రజాసమస్యలపై పోరాడుతున్న సమయంలో రెచ్చగొట్టే ధోరణితో వ్యవహరిస్తున్నారని బొల్లాను ఉద్దేశించి అన్నారు. దీనికి సాక్ష్యం గతంలో బస్టాండ్ వద్ద జరిగిన ఘటనే అని అన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులను ఇనుపరాడ్లతో తలలు పగలగొట్టడం, పోలీసుల కాల్పుల వరకు వెళ్లడం, దాన్ని సమర్థిస్తూ దాడి చేసినవారిని కాపాడుకుంటూ పోవడం దాడులను ప్రోత్సహించడం కాదా అని ప్రశ్నించారు. ఇలాంటి నాయకులకు అండగా ఉండలేకే వైసీపీని వీడానని తెలిపారు. తనకు జనసేన, కాంగ్రెస్ పార్టీల నుంచి కూడా ఆహ్వానాలు వచ్చాయని, అయితే వినుకొండ అభివృద్ధికి తోడ్పడే వారితో కలిసి వెళ్తానని మక్కెన అన్నారు. వినుకొండ నియోజకవర్గానికి అభివృద్ధి చేసినవారిలో నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు కూడా ఉన్నారని, ఆయనను, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిని, వినుకొండలో ఉన్న తన అనుచరులతో మాట్లాడి సానుకూలమైన ప్రకటన చేస్తానని తనకు కొంత సమయం కావాలని మక్కెన.. జీవీని కోరారు. అనంతరం జీవీ స్పందిస్తూ ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ఎన్నో మంచిపనులు వినుకొండకు చేశారని, మక్కెన మల్లికార్జునరావుకు టీడీపీలో తగిన ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. మక్కెనను కలిసిన వారిలో లగడపాటి వెంకట్రావు, నక్కా వీరారెడ్డి, అమృతపూడి కోటయ్య, పి.వి.సురేష్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



మక్కెనతో సంభాషిస్తున్న జీవీ ఆంజనేయులు

రాజధానిలో నారా భువనేశ్వరి ఓదార్పు పర్యటన

తుళ్లూరు, ఫిబ్రవరి 5: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడి సతీమణి నారా భువనేశ్వరి ఈ నెల 8వ తేదీన గురువారం రాజధాని అమరావతి ప్రాంతంలో ఓదార్పు యాత్ర చేయనున్నట్టు టీడీపీ వర్గాలు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నాయి. చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టును తట్టుకోలేక మృతి చెందిన బాధిత కుటుంబాలను ఆమె ఓదార్చేందుకు వస్తున్నట్టు తెలిపారు. ఉదయం పది టంగలకు ఉండవల్లి నివాసం నుంచి భువనేశ్వరి బయలు దేరతారు. మధ్యాహ్నం 12 గంటలకు ఫిరంగిపురం మండలం రేగులగడ్డ(కండ్రిక)గ్రామం. మధ్యాహ్నం ఒంటి గంటకు తాడికొండ మండలం బండారు పల్లి గ్రామం, 3 గంటలకు తుళ్లూరు, 3.30 గంటలకు రాయపూడి. సాయంత్రం 4 గంటలకు వెంకటపాలెంలో పర్యటిస్తారు. అనంతరం వెంకటపాలెంలోనే మహిళా పాడి రైతులతో ముఖాముఖి కార్యక్రమం ఉంటుందని టీడీపీ వర్గాలు పేర్కొన్నాయి.

నేడు నియోజకవర్గంలో నిజం గెలవాలి పర్యటన..

మంగళగిరి సిటీ, ఫిబ్రవరి 5: టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టు సమయంలో మనస్తాపంతో మృతిచెందిన కుటుంబాలను పరామర్శించేందుకు నారా భువనేశ్వరి రాష్ట్ర వ్యాపితంగా చేపట్టిన నిజం గెలవాలి కార్యక్రమం మంగళవారం మంగళగిరి నియోజకవర్గంలో జరుగనుందని టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు దుగ్గిరాల గ్రామంలో కన్నెగంటి నాగేశ్వరరావు కుటుంబసభ్యులను, 12:45 గంటలకు శృంగారపురం గ్రామంలో శృంగారపాటి శౌరీ కుటుంబ సభ్యులను పరామర్శిస్తారని చెప్పారు. భోజన విరామం అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు చినకాకానిలో అనుమోలు బసవరాజు కుటుంబ సభ్యులను, 2:40 గంటలకు తాడేపల్లి పట్టణం బ్రహ్మానందపురంలో దారా వెంకటయ్య కుటుంబ సభ్యులను, 3:05 గంటలకు నవులూరు గ్రామంలో వేమూరి కోటయ్య కుటుంబ సభ్యులను, 3:30 గంటలకు ఎర్రబాలెం గ్రామంలో జొన్నాదుల కోటేశ్వరరావు కుటుంబాన్ని, 4 గంటలకు కృష్ణాయపాలెంలో ఈపూరి దేవశ్యామ్ కుటుంబ సభ్యులను భువనేశ్వరి పరామర్శిస్తారని తెలియజేశారు.

బీజేపీ నేతల కనుసన్నల్లో అయోధ్య రైలు

● 7వ తేదీన గుంటూరు రైల్వేస్టేషన్ నుంచి కూత
● గంపగుత్తగా నగదుని ఐఆర్‌సీటీసీకి డిపాజిట్

గుంటూరు, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): అయోధ్యదాంకి(రౌండ్ ది ట్రిప్) రైలు మొత్తం బీజేపీ నేతల కనుసన్నల్లో ప్రయాణించనుంది. ఈ రైలుని ప్రత్యేక రైలుగా కాకుండా ఐఆర్‌సీటీసీ రైలుగా నడపనుండటమే ఇందుకు కారణం. గత నెల 31వ తేదీనే గుంటూరు నుంచి బయలుదేరాల్సిన అయోధ్యదాం రైలు వాయిదా పడగా ప్రస్తుతం ఈ నెల 7వ తేదీని ఖరారు చేశారు. బుధవారం మధ్యాహ్నం గుంటూరు రైల్వేస్టేషన్‌లో బీజేపీ నేతలు సత్యకుమార్, ఇతర నాయకులు జెండా ఊపి ఈ రైలుని ప్రారంభించనున్నారు. టిక్కెట్‌లు, క్యాటరింగ్ ఛార్జీలు కలిపి మొత్తం నగదుని గంపగుత్తగా బీజేపీ నేతలే ఐఆర్‌సీటీసీకి చెల్లించారు. తొలుత వారి నాయకులు, కార్యకర్తలకే ఈ రైలులో ప్రయాణించే అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు. అయితే ఆశించినంతగా బీజేపీ కార్యకర్తల నుంచి స్పందన రాకపోవడంతో సామాన్య ప్రజలకు ఓపెన్ చేశారు. దాంతో దాదాపుగా 1,350 టిక్కెట్ల వరకు బుకింగ్ అయిపోయాయి. టిక్కెట్, ఐదు రోజులకు క్యాటరింగ్ ఛార్జీలు కలిపి కేవలం రూ.2,300 మాత్రమే చెల్లించినట్లు యాత్రికులు తెలిపారు.

చలో అసెంబ్లీకి అనుమతి లేదంటూ టీడీపీ నేతల అరెస్టు

వేమూరు, కొల్లూరు, ఫిబ్రవరి 5: ఎలాంటి కారణం లేకుండా వేమూరు పోలీసులు ఆదివారం అర్ధరాత్రి 12గంటల సమయంలో మండలంలోని తెలుగుదేశం పార్టీకి చెందిన ఐదుగురు నాయకులను అక్రమంగా అరెస్టు చేశారు. టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ హనీఫ్, బాపట్ల జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దొప్పలపూడి సుధాకర్, పోలు ప్రసాద్, తెలుగు యువత నాయకులు కోగంటి రాజేష్, గోపీనాథ్‌లకు ఫోన్లు చేసి స్టేషన్‌కు పిలిపించారు. చలో అసెంబ్లీకి అనుమతి లేదంటూ వారి నుంచి పోలీసులు ఎలాంటి సంతకాలు తీసుకోకుండా కేవలం ఫొటోలు తీసుకుని తరువాత వారిని విడుదల చేశారు.

అదేవిధంగా ఆదివారం అర్ధరాత్రి సమయంలో పోలీసులు కొల్లూరు మండలంలో పలువురి ఇళ్ళకు వచ్చి అసెంబ్లీ ముట్టడికి వెళ్ళకూడదంటూ నోటీసులు జారీ చేశారన్నారు. అసెంబ్లీ ముట్టడి ఏమిటని ప్రశ్నించగా ఉదయాన్నే స్టేషన్‌కు హాజరు కావాలంటూ చెప్పి వెళ్ళారు. మండల పార్టీ అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ ఇంటికి తెల్లవారు జామున వెళ్ళి నోటీసులు అందించడంతో పాటు హౌస్‌అరెస్టులో ఉండాలంటూ చెప్పారు. అసలు అసెంబ్లీ ముట్టడి తమ పార్టీ నాయకులు ఎవ్వరూ పిలుపు ఇవ్వలేదని పోలీసులే అత్యుత్సాహంతో అర్ధరాత్రి నిద్రలేపి మరీ నోటీసులు ఇవ్వడంతో పాటుగా స్టేషన్‌కు రావాలంటూ తమను ఇబ్బందులకు గురి చేశారని పార్టీ నాయకులు వాపోతున్నారు.



వేమూరు పోలీస్ స్టేషన్‌లో అరెస్టైన టీడీపీ నాయకులు



కొల్లూరులో పోలీసుల నిర్బంధంలో ఉన్న టీడీపీ నాయకులు

విదర్భపై 5 వికెట్లతో ఉత్తరప్రదేశ్ గెలుపు



శోభాదేవి (88 పరుగులు)



రూపాలి సహారే (58 పరుగులు)

మంగళగిరి సిటీ, ఫిబ్రవరి 5: బీసీసీఐ అండర్-23 మహిళల వన్డే టోర్నీలో భాగంగా మంగళగిరి ఏసీఏ అంతర్జాతీయ క్రికెట్ మైదానంలో సోమవారం జరిగిన మ్యాచ్‌లో విదర్భపై ఉత్తరప్రదేశ్ జట్టు 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత టాస్ గెలిచిన బ్యాటింగ్ ఎంచుకున్న విదర్భ జట్టు 48 ఓవర్లలో 210 పరుగులకు ఆలౌటయింది. రూపాలి సహారే 58, ఆయుషి ఠాక్రే 39 పరుగులు చేయగా, ఉత్తరప్రదేశ్ బౌలర్లు ఫలక్ నాజ్, అర్చనాదేవి మూడేసి వికెట్లు పడగొట్టారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఉత్తరప్రదేశ్ జట్టు 48.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఉత్తరప్రదేశ్ బ్యాటర్లు శోభాదేవి 88 పరుగులు, వర్తిక 45 పరుగులు, శిప్రాగిరి 42 పరుగులు చేయగా, విదర్భ బౌలర్లు అయుషి ఠాక్రే, తృప్తి లోధే రెండేసి వికెట్లు పడగొట్టారు. ఈ టోర్నీలో భాగంగా తదుపరి మ్యాచ్ ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్ జట్ల మధ్య ఈ నెల 7వ తేదీన మంగళగిరి ఏసీఏ మైదానంలో జరుగనుంది.

రైతుల ప్లాట్లలో మట్టి మాయం

తుళ్లూరు, ఫిబ్రవరి 5: రాజధాని ప్రాంతంలో రైతుల ప్లాట్లలో అక్రమార్కులు మట్టి మాయం చేస్తున్నారు. వెంకటపాలెం నుంచి కృష్ణాయపాలెం వెళ్లే మార్గంలో ఓ రైతు ప్లాట్లలో మట్టిని రాత్రి వేళ తరలిస్తున్నారు. గతంలో ఇదే ప్లాటులో మట్టిని కాజేస్తుంటే జేసీబీ, లారీని రైతులు పట్టుకొని పోలీసులకు అప్పజెప్పారు. అప్పట్లో ఇద్దరిపై కేసు నమోదైంది. గత రెండు రోజుల నుంచి అదే ప్రాంతంలో మరలా మట్టిని తీసుకెళుతుండటంతో సోమవారం ఆ రైతు పోలీసులను ఆశ్రయించినట్టు సమాచారం. రాజధాని ప్రాంతంలో వేసిన రోడ్లను తవ్వి కంకరు మాయం చేసిన ఘటనలు కూడా గతంలో జరిగాయి. అలాగే ఐరన్, మట్టి, ఇసుక వంటి వాటిని కూడా గతంలో అక్రమార్కులు మాయం చేశారు.

తెనాలి రైల్వే స్టేషన్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతి

తెనాలి క్రైం, ఫిబ్రవరి 5: తెనాలి రైల్వేస్టేషన్‌లో అనారోగ్యంతో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్టు రైల్వే పోలీసులు సోమవారం తెలిపారు. స్టేషన్‌లోని 4వ నెంబరు ప్లాట్‌ఫారంపై ఓ వ్యక్తి మృతి చెందాడన్న సమాచారంతో వెళ్ళి పరిశీలించగా 55-60 సంవత్సరాల గల వ్యక్తి అనారోగ్యంతో మృతిచెంది ఉండగా గుర్తించామన్నారు. మృతుని వద్ద ఎలాంటి సమాచారం లభించకపోవడంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు రైల్వే పోలీసులు తెలిపారు.



గుర్తు తెలియని వ్యక్తిమృతదేహం

రైలు ఢీ కొని వ్యక్తి..

తెనాలి క్రైం, ఫిబ్రవరి 5: తెనాలి-విజయవాడ ప్రధాన రైలుమార్గంలో పెదవడ్లపూడి రైల్వే స్టేషన్ వద్ద గ్రామానికి చెందిన కె.వెంకటేశ్వరరావు (77) ఆదివారం మధ్యాహ్నం టీ తాగడం కోసం రైల్వేస్టేషన్ పక్కన టీ దుకాణం వద్దకు బయలుదేరాడు.ఈ క్రమంలో రైల్వేట్రాక్ దాటుతుండగా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఢీ కొట్టింది. ఈ సంఘటనలో మృతుని కొంత భాగం పెదవడ్లపూడి రైల్వే ట్రాక్ పక్కన పడిపోగా, మరి కొంత భాగం దుగ్గిరాల రైల్వే స్టేషన్ పరిధిలో పడిపోయింది. దీనిపై తెనాలి రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

మృతదేహంతో బంధువుల నిరసన

చేబ్రోలు, ఫిబ్రవరి5: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చల్లపల్లి విజయ్ మృతదేహంతో సోమవారం బంధువులు చేబ్రోలు పోలీస్‌స్టేషన్ వద్ద ధర్నాకు దిగారు. చుండూరు మండలం మోదుకూరు గ్రామానికి చెందిన విజయ్ గుంటూరులో మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం ద్విచక్రవాహనంపై బయల్దేరిన విజయ్ చేబ్రోలు వద్ద రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. ఈ ప్రమాదంపై కేసు నమోదులో తమకు అన్యాయం జరిగిందంటూ మృతుడి బంధువులు ఆరోపిస్తున్నారు. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్‌ను మార్చారని ఆరోపిస్తున్నారు. రెండు గంటల పాటు ఈ నిరసన ధర్నా కొనసాగటంతో రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనాలు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఉన్నతాధికారులు సంఘటన స్థలానికి చేరుకొని నిరసనకారులకు నచ్చచెప్పేందుకు ప్రయత్నిస్తున్నారు.



చేబ్రోలు పోలీస్ స్టేషన్ వద్ద మృతదేహంతో ధర్నా చేస్తున్న మృతుడి బంధువులు

పునరావాస కేంద్రాల్లో ఉచితంగానే రిజిస్ట్రేషన్లు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

పిడుగురాళ్ల, ఫిబ్రవరి 5: పులిచింతల ప్రాజెక్టు పరిధిలోని పునరావాస కేంద్రాల్లో స్థలాలు, ఇల్లు రిజిస్ట్రేషన్ పేరుకే ఉచితం.. మామూళ్ల ఇష్టారాజ్యం అంటూ సోమవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. రిజిస్ట్రేషన్ శాఖ అధికారులతో పాటు పులిచింతల ప్రాజెక్టు అధికారులు కూడా స్పందించారు. పులిచింతల పునరావాస కేంద్రాల్లో స్థలాలు, ఇల్లు రిజిస్ట్రేషన్‌కు ఫీజు, యూజర్ చార్జి లేకుండానే రిజిస్ట్రేషన్ జరపాల్సి వుందని, ఇందుకోసం రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఒక్క రూపాయి కూడా నగదు ఇవ్వాల్సిన అవసరం లేదని పులిచింతల ప్రాజెక్టు డిప్యూటీ కలెక్టర్ కందుల శ్రీరాములు, సబ్‌రిజిస్ట్రార్ తీర్థరాజ్యలక్ష్మి తెలిపారు. ఉచిత రిజిస్ట్రేషన్‌ల కొరకు నేరుగా కార్యాలయ అధికారులనే సంప్రదించవచ్చునని, బయటి వ్యక్తులు, మధ్యవర్తులను ఆశ్రయించవద్దన్నారు.

8న పిడుగురాళ్లలో జంగా ఆత్మీయ సమావేశం

పిడుగురాళ్ల, ఫిబ్రవరి 5: ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి రాజకీయ కార్యాచరణ కొరకు ఈ నెల 8వ తేదీన పిడుగురాళ్లలో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు బడుగు బలహీనవర్గాల ఐక్యవేదిక కార్యదర్శి షరీఫ్ తెలిపారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో జంగా అనుచరులు, బలహీనవర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజికవర్గాల నేతలతో సమావేశమై రాజకీయంగా ఓ నిర్ణయానికి వచ్చేలా జంగా సిద్ధమవుతున్న నేపథ్యంలో ఈ సమావేశానికి ప్రాధాన్యం సంతరించుకోనుంది.

టెక్స్‌టైల్ టెక్నాలజీ విద్యార్థులకు ఉపకార వేతనాలు

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి 15 : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో టెక్స్‌టైల్స్ టెక్నాలజీలో మొదటి సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు సామినేని చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాక అధ్యక్షుడు సామినేని కోటేశ్వరరావు తెలిపారు. సోమవారం గుంటూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అర్హత కల్గిన విద్యార్థులు ఫిబ్రవరి 12వ తేదీలోపు తమ వివరాలను ఐఎన్‌ఎఫ్‌వో ఎట్‌దిరేట్ ఎస్‌ఏఎల్‌వైఏఎం. కామ్ లేదా హెచ్‌ఆర్ ఎట్‌దిరేట్ ఎస్‌ఏఎల్‌వైఏఎం.కామ్ అనే మెయిల్ ఐడిలకు పంపాలని కోరారు. ఎంపికైన విద్యార్థులకు ఈ నెల 15వ తేదీన పల్నాడు జిల్లా చిలకలూరిపేటకు సమీపంలోని బోయపాలెం అనంతలక్ష్మీ స్పిన్నింగ్ మిల్ ఆవరణలో ఒక్కొక్కరికి రూ. 15 వేలు అందజేయనున్నట్టు వివరించారు.



సామినేని కోటేశ్వరరావు

అప్పుల బాధ తాళలేక కౌలు రైతు ఆత్మహత్య

రొంపిచర్ల, ఫిబ్రవరి 5 : పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం బుచ్చిపాపన్నపాలెం గ్రామంలో అప్పుల బాధ తాళలేక కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన చీమల అంకిరెడ్డి(75) నాలుగు ఎకరాల పొలం కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు. వరి, మొక్కజొన్న సాగు చేస్తున్నాడు. తెగుళ్ల, అకాల వర్షంతో దిగుబడులు సరిగ్గా రాలేదు. దాంతో సుమారు ఐదు లక్షల మేర అప్పులు అయినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో పొలంలోనే బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్టు పేర్కొన్నారు. భార్య, ముగ్గురు సంతానం కాగా కుమారులకు, కుమార్తెలకు వివాహాలు జరిగాయి. కుమారుడు వెంకటేశ్వరరెడ్డి ఫిర్యాదు మేరకే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ పాల్ రాజు రవీంద్ర తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నరసరావుపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.



చీమల అంకిరెడ్డి(ఫైల్)

ఏసీబీ వలలో సొసైటీ సెక్రటరీ

వట్టిచెరుకూరు, ఫిబ్రవరి4: మండలంలోని ముట్లూరు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘ కార్యాలయంపై సోమవారం ఏసీబీ అధికారుల దాడి చేశారు. రుణం మంజూరు కోసం సొసైటీ సెక్రటరీ ప్రభాకరరావు లంచం తీసుకుంటుండగా పట్టుకొన్నారు. వివరాల్లోకి వెళితే... ముట్లూరు గ్రామానికి చెందిన గ్రామ ఉపసర్పంచ్ ఎనుముల బాలస్వామి తల్లి పొలం తాకట్టుపెట్టి రుణం పొందేందుకు సొసైటీలో దరఖాస్తు చేసుకొంది. దరఖాస్తును పరిశీలించి రూ.16లక్షల రుణం మంజూరు చేస్తామని అందుకు ఖర్చుల కింద రూ.40వేలు ఇవ్వాలని అడిగారని బాలస్వామి ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. నగదు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొన్నారు.



ఏసీబీకి పట్టుబడిన ప్రభాకరరావు

మా ఆందోళనకు మద్దతు ఇవ్వండి

● పీసీసీకి వరికపూడిశెల ప్రాజెక్టు రైతుల వినతి

విజయవాడ, ఫిబ్రవరి 5(ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లా వరికపూడిశెల ప్రాజెక్టు సాధన సమితి ఆధ్వర్యంలో జరిగే ఆందోళనకు మద్దతు ఇవ్వాలని సమితి ప్రతినిధులు పీసీసీ నేతలను కోరారు. వారు విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీకి సోమవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ ప్రాజెక్టు పనులను సీఎం జగన్ గడచిన ఏడాది నవంబరు 15న మాచర్లలో వర్చువల్‌గా ప్రారంభించారన్నారు. ఇప్పటి వరకు రూపాయి నిధులు విడుదల చేయలేదన్నారు. ఈ ప్రాజెక్టు సాధన కోసం జరిగే ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని కోరారు.

పీఎఫ్ వడ్డీ నష్టపోతున్న ఉద్యోగులు

● పీఆర్‌టీయూ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కె.శ్యామ్ మోజెస్

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి5: ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని పంచాయతీరాజ్, ఉద్యోగ, ఉపాధ్యాయులకు 2022 అక్టోబరు నుంచి జీతాల బిల్లుల నుంచి మినహాయించిన నగదు జడ్పీ పీఎఫ్ ఖాతాల్లో జమకాలేదని పీఆర్‌టీయూ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కె.శ్యామ్ మోజెస్ సోమవారం తెలిపారు. 14 నెలల నుంచి ఏకమొత్తంగా జమ అయిన సొమ్ము నెల వారి జమచేయకుండా మొత్తం డిసెంబరు 2023లో జమ అయినట్లు చూపెడుతుందన్నారు. సొమ్ము జమ అయిన తేదీని వడ్డీకి పరిగణనగా తీసుకోవటం దారుణం అన్నారు. ఇలా అయితే వేలాది రూపాయల వడ్డీ నష్టపోతున్నారని తెలిపారు. నష్ట నివారణకు తగిన చర్యలు వెంటనే చేట్టాలని డిమాండ్ చేశారు. నరసరావుపేట మున్సిపాలిటీలో 5 గ్రామాలు విలీనం జరగటం వలన కోటప్పకొండ, జీముప్పాళ్ళ, గోనెపూడి, పమిడిపాడు, పరగటిచర్ల గ్రామాల ఉద్యోగులకు 10 శాతం నుంచి 16శాతం పెంపుదలతో నరసరావుపేట పట్టణానికి వర్తించే హెచ్‌ఆర్‌పీ చెల్లిస్తారని పీఆర్‌టీయు ప్రధాన కార్యదర్శి ఎ.వెంకటేశ్వరరావు అన్నారు.

గుంటూరు మిర్చియార్డులో ధరలు ఇలా...

గుంటూరు, ఫిబ్రవరి 5(ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు సోమవారం 98,671 టిక్కీల మిర్చి విక్రయానికి రాగా అందులో 88,652 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్‌కమిటీ జాయింట్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు తెలిపారు. ఇంకా యార్డులో 80,882 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			సూపర్ 10	17000	17000
334	8000	19000	నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
నెంబరు. 5	13300	18000	తేజ	9000	21000
273	12500	16500	బ్యాడిగి	10500	18500
341	11500	19000	దేవనూరుడీలక్స్	10500	20500
4884	--	--	తెల్లకాయలు	5000	12000

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ

గుంటూరు ప్రజలకు కృతజ్ఞతలు

● లోక్‌సభలో ఎంపీ గల్లా జయదేవ్



ప్రసంగిస్తున్న గల్లా జయదేవ్

గుంటూరు, ఫిబ్రవరి 5(ఆంధ్రజ్యోతి): తనను 2 సార్లు పార్లమెంటు సభ్యుడిగా గెలిపించి దేశానికి, ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన గుంటూరు ప్రజలకు ఎంపీ గల్లా జయదేవ్ కృతజ్ఞతలు తెలిపారు.పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై లోక్‌సభలో సోమవారం ఆయన మాట్లాడారు. 'ప్రజాస్వామ్యపు అతిపెద్ద ఆలయానికి నేను వీడ్కోలు పలుకుతున్నాను. ఇదే నాచివరి ప్రసంగం' అంటూ గుంటూరు పార్లమెంటు సభ్యుడు గల్లా జయదేవ్ పార్లమెంటుకు తెలిపారు. తన కుటుంబానికి యాభైఏళ్ల రాజకీయ చరిత్ర ఉందని, ప్రజలకోసం పోరాడే వారసత్వం వున్న కుటుంబం నుంచి వచ్చానని, తాత రాజగోపాల్‌నాయుడు, స్వతంత్ర పోరాటంచేసిన వ్యక్తి, ఆయన గురువు ఎన్జీ రంగా స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చారన్నారు. తన తల్లి రాజకీయాల్లో క్రియాశీలకంగా వున్నారని, మంత్రిగా పనిచేశారని ఈ సందర్భంగా చెప్పారు. పదేళ్ల పదవీకాలంలో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ అంశాలకు సంబంధి మాట్లాడానని, విలువైన సూచనలు, సలహాలు ఇచ్చానని, వాటిలో కొన్ని ఆమోదం పొంది అమలయ్యాయని, అందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికోసం పార్లమెంటులో చాలాసార్లు మాట్లాడానన్నారు. అమరావతి కోసం రూ.1500 కోట్లు, గుంటూరు భూగర్భ డ్రైనేజీవ్యవస్థకు రూ.1000 కోట్ల నిధులు సాధించానన్నారు. గుంటూరు పార్లమెంటు పరిధిలో 20వేల ఇళ్లు మంజూరు, రాజధాని రైతులకు పన్ను మినహాయింపులో విజయం సాధించానన్నారు. విభజన చట్టంలో హామీలు ఇంకా నెరవేరలేదని, వాటిని ఆలస్యం చేయకుండా త్వరగా అమలు చేయాలని కోరారు. తాను రాజకీయాలకు దూరంగా వున్న దేశానికి అవకాశాలు, ఆదాయం, సంపద సృష్టించడం ద్వారా రాష్ట్రానికి, దేశానికి సహకారం అందిస్తూనే వుంటానని, 14 ఏళ్ల వనవాసం తర్వాత రాముడు తిరిగి వచ్చినట్లే క్రియాశాల రాజకీయాల్లోకి బలంగా తిరిగి వస్తానని తెలిపారు.



మహిళలతో సమస్యలపై మాట్లాడుతున్న నసీర్

ముస్తఫాని ఛీదరించుకుంటున్న ప్రజలు

● టీడీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి మొహమ్మద్ నసీర్

గుంటూరు, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే ముస్తఫాని ప్రజలు ఛీదరించుకుంటున్నారని టీడీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి మొహమ్మద్ నసీర్ అన్నారు. బాబు ష్యూరిటీ కార్యక్రమంలో భాగంగా గుంటూరు ఆనందపేట, గొలుసు కొండలరావు నగర్‌లలో సోమవారం ఆయన 'భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గ అభివృద్ధికి ఆటంకంగా మారిన ఎమ్మెల్యే ముస్తఫా రెండు పర్యాయాలుగా గెలిచినా, నియోజకవర్గ అభివృద్ధికి ఏ రోజు పని చేయలేదన్నారు. తన వ్యక్తిగత ప్రయోజనాలు, కమిషన్లకు కక్కుర్తిపడి దోచు కోవడం, దాచుకోవడమే లక్ష్యంగా నియోజకవర్గ అభివృద్ధిని నాశనం చేశాడని ఆరోపించారు. నగరంలో గంజాయి పేట్రేగిపోవడానికి ముస్తఫా కుటుంబమే కారణమని, ఆయనని ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు. కార్యక్ర మంలో టీడీపీ నాయకుడు సయ్యద్ ఉస్మాన్, పఠాన్ జమీర్, ముజీబ్, దేవా, గాలి శంకర్, చిన్న జానీ, ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇళ్లపై జగన్‌రెడ్డికి చిన్న చూపు

● టీడీపీ నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్



గుంటూరు, ఫిబ్రవరి 5(ఆంధ్రజ్యోతి): టిడ్కో ఇళ్లు పేదలను ఊరించి ఊసూరుమనిపిస్తున్నాయని టీడీపీ గుంటూరు నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ నగర కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. టీడీపీ ప్రభుత్వంలో ప్రారంభమై 70శాతం పూర్తైన పనులను అర్థాంతరంగా జగన్ రెడ్డి నిలిపి వేశారన్నారు టిడ్కో ఇళ్లను పూర్తిచేయడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది. జగన్ రెడ్డి ప్రభుత్వంలో పేద, మధ్య తరగతి ప్రజలకు నిరాశ, నిట్టూర్పే మిగిలిందన్నారు. ఒక్కో ఇంటికి రూ.లక్షలు అప్పులు చేసి డిపాజిట్లు కట్టిన లబ్ధిదారులు ఇప్పుడు వాటికి వడ్డీలు కట్టలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. నా ప్యాలెస్‌లు బాగుండాలి అని ప్రజల డబ్బుతో జల్సాలు చేస్తున్న జగన్‌రెడ్డికి ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. జనం డబ్బుతో కట్టుకుంటున్న ప్యాలెస్‌లలో జగన్ బాగుండాలి కానీ, పేద, మధ్య తరగతి కోసం కట్టిన టిడ్కో ఇళ్లు మాత్రం పనికిరాకుండా పోవాలని జగన్ కంకణం కట్టుకున్నాడని ఆరోపించారు.

లలితా హాస్పిటల్లో ఉచిత కేన్సర్‌స్క్రీనింగ్ పరీక్షలు

గుంటూరు (మెడికల్) ఫిబ్రవరి 5: వరల్డ్ కేన్సర్ డే (ఫిబ్రవరి 4) పురస్కరించుకొని ఫిబ్రవరి 5 నుంచి 29వ తేదీ వరకు లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ స్పెషల్ క్లినిక్ ప్రాంగణంలో ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు లలితా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పీవీ రాఘవ శర్మ తెలిపారు. ఈ క్యాంపులో ఉచిత ఆంకాలజీ కన్సల్టేషన్, ఇసీజీ, బీపీ, షుగర్ పరీక్షలు అల్ట్రాసౌండ్ బ్రెస్ట్, ప్యాప్‌స్మియర్ టెస్ట్, ఛాతి ఎక్స్‌రే, బీఎంఐ, డైట్ కౌన్సెలింగ్ సేవలు అందిస్తున్నట్లు వివరించారు. వంశపారంపర్యంగా కేన్సర్, ధూమపానం అలవాటు ఉండీ శరీరంలో ఎక్కడైనా కణితులు ఉన్నా, కారణం లేకుండా బరువు తగ్గుతున్న, ఆకలి లేకపోవడం, మలబద్ధకం, తరచూ విరోచనాలు కావడం, మలంలో, మూత్రంలో రక్తం రావడం, దీర్ఘకాలికంగా దగ్గు ఉండటం, గొంతు బొంగురుపోవడం, రొమ్ములో గడ్డలు, మాననిపుండ్లు వంటి లక్షణాలు ఉన్నవారు ఈ క్యాంపులో వైద్యపరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ రాఘవశర్మ సూచించారు.

గుడ్ సమ్మరిటన్‌పై అవగాహన

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి5: జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా సోమవారం ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రిల వద రవాణా శాఖ అధికారులు గుడ్ సమ్మరిటన్ పోస్టర్లు ఏర్పాటు, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డీటీసీ కరీం మాట్లాడుతూ రహదారి ప్రమాదం బారినపడిన క్షతగాత్రులను గంట సమయంలోపు ఆస్పత్రికి చేరవేసిన వ్యక్తికి ప్రభుత్వం తరుపున రూ.5 వేలు నగదు బహుమతిని కలెక్టర్ చేతుల మీదగా అందజేస్తామని వివరించారు. కార్యక్రమంలో జీజీహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

కులగణన డేటా నమోదు చేసుకోవాలి

గుంటూరు, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): మెరుగైన విధాన రూపకల్పన, పథకాల అమలు కోసం సామాజిక, ఆర్థిక, విద్య, జీవనోపాధి, జనాభాకు సంబంధించిన సమగ్ర కుల ఆధారిత డేటాను సేకరించడం కోసం కులగణన ప్రారంభించినదని కలెక్టర్ ఎం వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 5 నుంచి 7వ తేదీ వరకు సంబంధిత గ్రామ/వార్డు సచివాలయాల వద్ద తమ డేటాను నమోదు చేసుకొనవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

నూతన డీఆర్‌వో బాధ్యతల స్వీకారం



కలెక్టర్‌ని కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న డీఆర్‌వో పెద్ది రోజా

గుంటూరు, ఫిబ్రవరి 5(ఆంధ్రజ్యోతి): జిల్లా రెవెన్యూ అధికారిగా పెద్ది రోజా సోమవారం బాధ్యతలు చేపట్టారు. కృష్ణా జిల్లా డీఆర్‌వోగా ఉన్న ఆమె డిప్యూటీ కలెక్టర్ల బదిలీల్లో భాగంగా గుంటూరుకు వచ్చారు. ఈ సందర్భంగా డీఆర్‌వో కార్యా లయంలో చార్జ్ తీసుకొన్నారు. అనంతరం కలెక్టర్, జేసీలను మర్యాదపూర్వ కంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

బాధ్యతలు స్వీకరించిన జీఎంసీ ఏసీ రాజ్యలక్ష్మీ



కమిషనర్‌ను కలిసిన అదనపు కమిషనర్ కే. రాజ్యలక్ష్మి

గుంటూరు(కార్పొరేషన్), ఫిబ్రవరి 5 : గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్‌గా కే.రాజ్యలక్ష్మీ సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. డిప్యూటీ కలెక్టర్ల బదిలీలో భాగంగా మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వీసీగా విధుల్లోవున్న రాజ్యలక్ష్మీను గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా సోమవారం రాజ్యలక్ష్మి కమిషనర్ కీర్తి చేకూరిని ఆమె చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.

టిడ్కో ఇల్లు దక్కేనా?

● రూ 3 లక్షలు కట్టాలని అధికారుల నోటీసులు
● రుణం కోసం బ్యాంకును ఆశ్రయించిన దివ్యాంగ దంపతులు
● ఇవ్వలేమని తేల్చి చెప్పిన బ్యాంకు అధికారులు
● న్యాయం చేయాలని గ్రీవెన్స్‌లో బాధితుల ఫిర్యాదు



అర్జీలను స్వీకరిస్తున్న, జేసీ రాజకుమారి, డిప్యూటీ కలెక్టర్ కే స్వాతి తదితరులు

గుంటూరు, (తూర్పు), ఫిబ్రవరి 5: టిడ్కో పథకంలో భాగంగా తమకు అడవి తక్కెళ్లపాడులో ప్రభుత్వం ఇంటిని కేటాయించిందని, కానీ ఆ ఇల్లు తమకు దక్కుతుందో లేదోనని దివ్యాంగులైన దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలోని రైలుపేట, రాజారావు వీధిలో నివాసం ఉండే దివ్యాంగులైన రాజారావు దంపతులు సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్‌కు విచ్చేసి తమ సమస్యపై జేసీకి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వం కేటాయించిన టిడ్కో.ఇంటిని దక్కించుకోవాలంటే తాము రూ.3 లక్షలను 2, 3 వాయిదా లలో చెల్లించాలని మునిసిపల్ అధికారులు నోటీసులు పంపించార న్నారు. అయితే దివ్యాంగులమైన తాము అంతమొత్తాన్ని చెల్లించలేమని రుణంకోసం బ్యాంకును ఆశ్రయించా మన్నారు. అయితే 'మీరు దివ్యాంగులు కావడంతో రుణం ఇవ్వలేము' అని బ్యాంకు అధికారులు పంపించి వేశారన్నారు. ఈవిషయంలో ఉన్నాతాధికారులు స్పందించి తాముకు న్యాయం చేయాలని కోరుతూ స్పందనలో తమ విజ్ఞాపనను విన్నవించామని తెలిపారు.

అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి : జేసీ రాజకుమారి గణియా

స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జేసీ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. సోమవారం కలక్టరేట్‌లోని ఎస్.ఆర్. శంకరన్‌హాల్లో స్పందన కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రవీంద్రరావు, కే.స్వాతి, లక్ష్మీకుమారితో కలసి జేసీ బాధితుల నుంచి 220 అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో డీఆర్డీఏ, హౌసింగ్ పీడీలు హరిహరనాథ్, వేణుగోపాల్, డీఎంహెచ్‌వో విజయలక్ష్మీ, ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి, చేనేత జౌళిశాఖ ఏడీ వనజా, డీఈవో శైలజ తదితరులు పాల్గొన్నారు.

వినతులు, విజ్ఞాపనలు, ఫిర్యాదులు ..

విశ్వకర్మ యోజన పథకంపై జిల్లాలో అవగాహన ప్రచారం చేయాలని కోరుతూ స్పందనలో బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు తుల్లిమిల్లి రామకృష్ణ వినతిపత్రం అందజేశారు. 18రకాల చేతి వృత్తుల వారికి ఆర్థికతోడ్పాటు అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈపథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, అనేక దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని జేసీ దృష్టికి తీసుకువచ్చారు.

ప్రతి నెల 5వ తేదీలోపు వేతనాలు, బిల్లులు చెల్లించాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ గౌరవ అధ్యక్షుడు దండా లక్ష్మీనారాయణ ఆపథకం కార్మికులతో కలిసి జేసీకి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ నివాస స్థలాలకు 100 గజాలలోపు మాత్రమే రిజిస్ట్రేషన్ సౌకర్యం అంటూ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవోను ఎత్తివేయాలనికోరుతూ దళిత, ప్రజాసంఘాల నేతలు నాదెండ్ల బ్రహ్మయ్య, పాగళ్ల ప్రకాష్, నల్లపు నీలాంబరం వినతిపత్రం అందజేశారు.

100 గజాలలోపు నిబంధను ఎత్తివేసి, 500 గజాలు అనే నిబంధనను తీసుకురావాలని విజ్ఞప్తిచేశారు. దేవదాయ, ధర్మదాయశాఖ అధీనంలో వున్న స్థానిక రైలుపేట, ఇంకొల్లు మురహరి సత్రంలోని దుకాణాలును వేలం పద్ధతిలో గాకుండా, లీజు పొడిగింపు విధానంలో కేటాయిస్తున్నారని స్థానిక రైలుపేటకు చెందిన డీ.విజయ్‌సారధి స్పందనలో ఫిర్యాదుచేశారు. పబ్లిక్ వేలం నిర్వహించకుండా అధికా రులు వారికి అనుకూలంగా ఉన్నావారికే కేటాయిస్తున్నారని ఫిర్యాదుచేశారు.

షార్టుసర్క్యూట్ కారణంతో మోటారులు కాలిపోవడంతో వారం రోజులుగా నీటిసరఫరా లేక తాగునీటికి ఇబ్బంది పడుతున్నామని వట్టిచెరుకూరు మండలం కోవెలమూడి గ్రామస్తులు స్పందనలో జేసీ రాజకుమారి గణియాకు ఫిర్యాదు చేశారు.

తనకు రెండు సంవత్సరాల క్రితం జగనన్న ఇళ్ల పథకంలో వట్టిచెరుకూరు లే అవుట్‌లో లాటరీ విధానంలో 25 నెంబరు ప్లాట్ కేటాయించారని, కానీ ఇంతవరకు ఇంటి పట్టా మాత్రం ఇవ్వలేదని వట్టిచెరుకూరుకు చెందిన కనక దడ ఉదయరాజు జేసీకి ఫిర్యాదు చేశారు. దీనిపై విచారించి తగు న్యాయం చేయాలని కోరారు.

గుంటూరు నగరంలోని 14వ వార్డులో విధులు నిర్వహిస్తున్న ఆర్పీ చేరెడ్డి రాజేశ్వరిని అక్రమంగా తొలగించారని, తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని జిల్లా ఆర్పీ ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు దండాలక్ష్మీనారాయణ వినతిపత్రం అందజేశారు.

మంత్రి మీటింగులకు యథేచ్ఛగా విద్యుత్ చౌర్యం

● అక్రమ విద్యుత్ వినియోగంపై నోరెత్తని యంత్రాంగం
● అధికార బలంతో అనధికార విద్యుత్ వినియోగం
● ఎలాంటి సమాచారం లేదంటున్న అధికారులు



మంత్రి రజిని సభకు విద్యుత్ తీగలపై అనధికారిక వినియోగం

గుంటూరు, ఫిబ్రవరి 5: అధికారం అండతో అధికార వైసీపీ నేతలు యథేచ్ఛగా నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమానికి విద్యుత్‌ను యథేచ్ఛగా అనధికారికంగా వినియోగిస్తున్నారు. ఇదే ఘటన గుంటూరులో జరగటంపై సభకు హాజరైన ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. గుంటూరు పశ్చిమ నియోజక వర్గ వైసీపీ అభ్యర్థిగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి విడదల రజిని ఇటీవల డివిజన్లవారీగా ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఇందులోభాగంగా బ్రాడీపేట, చుట్టుగుంట, హనుమాన్‌నగర్‌తో పాటు అనేక ప్రాంతాల్లో సభలుపెట్టి ప్రజలకు అన్నదానాలు సైతం చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం రాత్రి 30వ డివిజన్‌లో కార్పొరేటర్ అచ్చాల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో హనుమాన్‌నగర్‌లో మంత్రి విడదల రజిని సమావేశం ఏర్పాటు చేశారు. సభా వేదిక ఏర్పాటు చేయడంతో పాటు చుట్టుపక్కల లైటింగ్‌ను ఏర్పాటు చేశారు. ఇందుకోసం విద్యుత్‌ఫీడర్లపై తీగెలువేసి అనధికారికంగా విద్యుత్ వినియోగించడంస్థానికంగా చర్చనీయాంశమైంది. అసలే అధికారపార్టీ నేతలు, పైగా మంత్రి కావడంతో విద్యుత్ అధికారులు సైతం నోరెత్తని పరిస్థితి నెలకొంది. ఇటీవల జరిగిన సమావేశాల్లోనూ అనధికార విద్యుత్ వినియోగించారన్న ప్రచారం జరుగుతోంది.

విద్యుత్ చౌర్యం చట్టరీత్యానేరం.. కాగా అనధికార విద్యుత్ వినియోగం చట్టరీత్యా నేరమవుతుంది. సాధారణంగా అనధికారికంగా విద్యుత్ వినియోగించిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానా విధిస్తారు. వాస్తవానికి బహిరంగ సభలు, సమావేశాలకు సంబందించి విద్యుత్ వినియోగానికి విద్యుత్‌శాఖకు చలాన్‌లరూపంలో ఛార్జీ చెల్లించాల్సి ఉంటుంది. అటువంటిది ఇక్కడ ఎటువంటి నిబంధనలు పాటించం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అధికార పార్టీ నేతల సభల్లో అనధికార విద్యుత్ వినియోగించినా అడ్డుచెప్పేందుకు ఆశాఖ అధికారులు జంకుతున్నారు. అసలే అధికార పార్టీ నాయకులు మనకెందుకులే అని మిన్నకుండిపోతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కాగా హనుమాన్‌నగర్‌లో అనధికార విద్యుత్ వినియోగంపై స్థానిక అధికారిని ప్రశ్నించగా తమకు ఎలాంటి సమాచారం లేదని తప్పించుకోవడం గమనార్హం.



మహాత్మాగాంధీ విగ్రహం ఎదుట ధర్నా చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు

షర్మిలపై అనుచిత పోస్టులకు నిరసనగా

కాంగ్రెస్ పార్టీ నేతల ధర్నా

గుంటూరు, ఫిబ్రవరి 5: ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై సోషల్ మీడియాలో అనుచిత పోస్టులకు నిరసనగా కాంగ్రెస్ నేతలు ధర్నా చేశారు. హిమనీ సెంటర్‌లోని మహాత్మాగాంధీ విగ్రహం ఎదుట ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు లింగంశెట్టి ఈశ్వరరావు, నగర అధ్యక్షుడు షేక్ ఉస్మాన్, ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, ఉడా మాజీ ఛైర్మన్‌వణుకూరి శ్రీనివాసరెడ్డి ఇతర నాయకులు నిరసనగా ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా మస్తాన్‌వలి మాట్లాడుతూ ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిలపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టటం వైసీపీ నేతల నీతిమాలిన చర్యలకు నిదర్శనమని ధ్వజమెత్తారు. ఈ విషయంపై త్వరలో డీజీపీ, గవర్నర్‌ను కలిసి తెలియజేస్తామన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలు చేస్తున్న షర్మిలకు పోలీసు భద్రతను మరింత పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె పవన్‌తేజ, చుక్కా చంద్రపాల్, గడ్డం పాల్ విజయ్‌కుమార్, రత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ మీదుగా హైదరాబాద్‌కు

ఆర్టీసీ కొత్త సర్వీసు ప్రారంభం

గుంటూరు, ఫిబ్రవరి 5: గుంటూరు నుంచి వయా మిర్యాలగూడ మీదుగా హైదరాబాద్‌కు ప్రతిరోజు తెల్లవారుజామున 5.30 గంటల నుంచి సూపర్ లగ్జరీ పుష్ బ్యాక్ సీటింగ్ (2-2) స్పెషల్ సర్వీసు నడపనున్నట్లు గుంటూరు-2 డిపో మేనేజర్ అబ్దుల్‌సలామ్ ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరులో తెల్లవారుజామున 5.30 గంటలకు బయల్దేరి సత్తెనపల్లి, పిడుగురాళ్ళ, దాచేపల్లి, మిర్యాలగూడ మీదుగా 12.15 గంటలకు హైదరాబాద్ చేరుతుందన్నారు. తిరిగి హైదరాబాద్‌లో మధ్యాహ్నం 2 గంటలకు బయల్దేరి రాత్రి 8 గంటలకు గుంటూరు బస్టాండ్‌కు చేరుకుంటుందన్నారు.

అర్జీలను సకాలంలో పరిష్కరించండి

● నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి

గుంటూరు(కార్పొరేషన్), ఫిబ్రవరి 5 : జీఎంసీలో స్పందనకు అందే అర్జీలను నిర్దేశిత గడువులోగా పరిష్కారం జరిగేలా విభాగాధిపతులు, నోడల్ అధికారులు చొరవ చూపాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్‌హాల్లో స్పందన నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత గత వారం స్పందనలో అందిన అర్జీల పరిష్కారంపై సమీక్షించి, స్పందన అర్జీలను విభాగాధిపతే నేరుగా పరిశీలించి పరిష్కరించాలని, సిబ్బంది నిర్లక్ష్యం ఉంటే చర్యలకు సిఫార్స్ చేయాలని ఆదేశించారు. స్పందనలో మొత్తం 40 ఫిర్యాదులు అందాయని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ కే.లక్ష్మీ శివజ్యోతి, డిప్యూటీ కమిషనర్ టి.వెంకట కృష్ణయ్య, ఎస్ఈ (ఎఫ్ఎసి) సుందర్రామిరెడ్డి, సిటిప్లానర్ ప్రదీప్‌కుమార్, సీఎంవోహెచ్ డాక్టర్ డీ.ఆషా, ఎంహెచ్ఓ(ఎఫ్ఏసీ) మధుసూదన్, మేనేజర్ శివన్నారాయణ, ఉపాసెల్ సూపరిండెంట్ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఎఫ్ఆర్‌వోకి 5 శాతం పెన్షన్ కోత

● స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ఉత్తర్వుల జారీ

గుంటూరు,ఫిబ్రవరి5(ఆంధ్రజ్యోతి): అటవీశాఖ గుంటూరు రేంజ్‌లో ఫారెస్టురేంజ్ అధికారిగా విధులు నిర్వహించి ఉద్యోగవిరమణ పొందిన జీ.వెంకటేశ్వరరావుకు 5 శాతం పెన్షన్‌ని ఐదేళ్ల పాటు ప్రభుత్వం కోత విధించింది. ఈ మేరకు సోమవారం ఆశాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీచేశారు. వెంకటేశ్వరరావు ఎఫ్ఆర్‌వోగా విధులు నిర్వహించిన సందర్భంలో నకరికల్లు సెక్షన్‌లో నిర్లక్ష్యం వహించారని, దాంతో అటవీభూమి ఆక్రమణకు గురికాగా, బోర్ వెల్ కూడా తవ్వారని ఆయనపై అభియోగాలు నమోదయ్యాయి. వాటిని విచారణ జరిపిన అటవీశాఖ అభియోగాలు వాస్తవమేనని నిర్ధారించింది. వెంకటేశ్వరరావు వివరణ తీసుకొని ఐదు శాతం పెన్షన్‌ని ఐదు సంవత్సరాల పాటు కోత పెడుతూ చర్యలు తీసుకుంది.

రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

గుంటూరు(కార్పొరేషన్), ఫిబ్రవరి 5 : నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం (ఎన్.క్యాప్) నిధుల నుండి రూ.3 కోట్ల అంచనా వ్యయంతో బస్టాండ్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహం నుంచి నందివెలుగు రోడ్డులోని గాంధీ బొమ్మవరకు షుమారు 800 మీటర్ల బీటీ రోడ్డు నిర్మాణాన్ని చుపట్టనున్నట్లు మేయర్ మేయర్ కావటి శివనాగమనోహర్ నాయుడు తెలిపారు. ఈమేరకు సోమవారం నందివెలుగు రోడ్డు జెండా చెట్టు వద్ద ఎంఎల్సీ చంద్రగిరి ఏసురత్నం, కమిషనర్ కీర్తిచేకూరి, ఎమ్మెల్యా మహ్మద్ ముస్తఫాలతో కలిసి రోడ్డు నిర్మాణ పనులకు మేయర్ శంఖుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఈఈ కోటేశ్వరరావు, డీఈఈ శ్రీధర్, ఏఈ సునీల్ కుమార్, స్థానిక కార్పొరేటర్లు పోలవరపు జ్యోతి, మహమూద్, ఇర్రి ధనలక్ష్మీ, ఆయాడివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.

బ్యాలెట్ పేపరుతో ఎన్నికలు నిర్వహించాలి

● రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



సమావేశంలో పాల్గొన్న ప్రజా సంఘాలు, రాజకీయ నాయకులు

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి5: రాబోయే సాధారణ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఈవీఎంల స్థానంలో బ్యాలెట్ పేపర్‌ను ప్రవేశపెట్టాలని వివిధ పార్టీల, ప్రజాసంఘాల నేతలు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక కొత్తపేటలోని మల్లయ్య లింగం భవన్‌లో 'భారత్ బచావో' ఆధ్వర్యంలో ఈవీఎంలు వద్దు-బ్యాలెట్ ముద్దు అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి భారత్ బచావో ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోలా నవజ్యోతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ బీజేపీ కూటమి నాయకత్వంలోని కేంద్రప్రభుత్వం ఎన్నికల్లో ఓటరు అభిమతానికి భిన్నంగా ఈవీఎంలతో అక్రమాలకు పాల్పడుతోందని ధ్వజమెత్తారు. ప్రపంచంలోని అభివృద్ధి చెందిన అగ్రదేశాలన్నీ ఎన్నికల్లో బ్యాలెట్‌నే వాడుతుంటే మనదేశంలో ఈవీఎంలను వాడాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఇకనైన దేశంలోని అన్ని పార్టీలు, పౌర, ప్రజాసంఘాలు ఎన్నికల్లో ఈవీఎంల స్థానంలో బ్యాలెట్ పేపర్‌నే తీసుకురావాలని పెద్ద ఎత్తున ఉద్యమించాలని ఆయన కోరారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రజా సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలి

● ఇంటర్ బోర్డు, రెవె న్యూ,పోలీసు శాఖలతో జేసీ సమీక్ష

గుంటూరు(విద్య),ఫిబ్రవరి 5: ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు జరిగేలా అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సంయుక్త కలెక్టర్ జీ.రాజకుమారి సూచించారు. కలెక్టరేట్‌లోని శంకరన్ సమావేశ హాల్లో సోమవారం ఇంటర్ పరీక్షలపై ఇంటర్ బోర్డు, రెవెన్యూ, పోలీసు శాఖలతో ఆమె సమీక్ష నిర్వహించారు. జేసీ మాట్లాడుతూ.. ఇంటర్ విద్యార్థులకు మార్చి 1 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయన్నారు. ఇప్పటికే ప్రారంభమైన ప్రయోగ పరీక్షలు ఈనెల 20తో ముగుస్తాయన్నారు. మొత్తం 92 కేంద్రాల్లో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు 32,840 మంది, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 31,990 మంది హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద అన్నిరకాల సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంతరాలు చోటుచేసుకోకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో ఇంటర్ బోర్డు ఆర్ఐఒ జీకె జుబేర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీ కుమారి, కే.స్వాతి, రవీంద్రరావు, డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ హరనాథ్, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వేణుగోపాల్, సాంఘీక సంక్షేమశాఖ డీడీ తదితరులు పాల్గొన్నారు.

9న నులిపురుగుల నివారణకు డీవార్మింగ్..

● జిల్లాలో 4.73 లక్షల మంది లక్ష్యం : జేసీ వెల్లడి

గుంటూరు (మెడికల్) ఫిబ్రవరి 5: జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 9వ తేదీన 1-19 ఏళ్ల వయస్సు గల బాల, బాలికలు, యువతీ, యువకులతో ఆల్బెండజోల్ మాత్రలు మింగించే డీవార్మింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంయుక్త కలెక్టర్ జీ.రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ హాల్లో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంపై నిర్వహించిన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఫిబ్రవరి 9న అంగన్‌వాడీ, ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో 4,72,534 మంది ఆల్బెండజోల్ మాత్రలు తీసుకొనేలా చర్యలు తీసుకోవాలని లైన్ డిపార్టుమెంట్ అధికారులకు జేసీ రాజకుమారి సూచించారు. ప్రతి ఏడాది ఫిబ్రవరి, ఆగస్టు మాసాల్లో రెండు దఫాలుగా నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు మింగిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఆర్‌బీఎస్‌కే కోఆర్డినేటర్ డాక్టర్ ఏ శ్రావణ్‌బాబు మాట్లాడుతూ ఒకటి నుంచి రెండేళ్లల్లోపు పిల్లలకు ఆల్బెండజోల్ సగం మాత్ర నీటిలో కరిగించి తాగించాలన్నారు. మూడేళ్ల నుంచి 19 ఏళ్లలోపు వారికి ఒక ట్యాబ్లెట్ మధ్యాహ్నం భోజనం అనంతరం ఒక గంట తర్వాత నమిలి మింగేటట్లు చేయాలన్నారు. సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, డీఎంహెచ్‌వో తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుల స్వీకరణకు బాక్స్ ఏర్పాటు

గుంటూరు, ఫిబ్రవరి 5 : అసెంబ్లీ సమావేశాల బందోబస్తు కారణంగా ఎస్పీ సహా పోలీస్ అధికారులంతా బందోబస్తు కార్యక్రమంలో ఉండటంతో సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం అధికారులు లేకుండానే కొనసాగించారు. ఇందుకుగాను ఫిర్యాదుల స్వీకరణకు ఒక బాక్స్‌ను ఏర్పాటు చేశారు. బాధితుల నుంచి స్వీకరించిన ఫిర్యాదులను ఆ బాక్సులో వేశారు. ఆ తరువాత కార్యాలయ సిబ్బంది వాటిని పరిశీలించి సంబంధి స్టేషన్‌లకు పంపనున్నట్లు తెలిపారు.

బుర్ర కథ పితామహుడు

పద్మశ్రీ నాజర్

గుంటూరు, ఫిబ్రవరి 5: బుర్ర కథ పితామహుడు, నటుడు, రచయిత, ప్రజా కళాకారుడుగా పద్మశ్రీ నాజర్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ప్రజానాట్య మండలి జాతీయ కార్యదర్శి గని పేర్కొన్నారు. అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో సోమవారం బుర్ర కథ పితామహుడు నాజర్ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షేక్ నాజర్ నిగర్వి, నిరాడంబరుడుగా తన కళను ప్రజా ప్రయోజనాలకే అంకితం చేశారన్నారు. ప్రభుత్వం పద్మశ్రీ బిరుదుతో పాటు ఎన్నో సత్కారాలు చేసినా ఇవన్నీ జనం వేసే ఒక ఈలతో సాటికాదని, తన కళను ప్రజా ప్రయోజనానికే అంకితం చేసిన ప్రజా కళాకారుడు నాజర్ అని ప్రశంసించారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, పీఎస్ మూర్తి, భాగ్యలక్ష్మీ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

గుంటూరు సిటీ, అమరావతి రోడ్డు, భారత్‌పేట 7వ లైను, పూర్ణిమ రెసిడెన్సీ, ఫ్లాట్ నెం. 501రు కాపురస్తులు గాదె సంజీవరెడ్డి గారి కుమారుడు గాదె రామకోటిరెడ్డి (సెల్ : 9440260295). నా పేరిట గల గడువు ముగిసిన పాస్‌పోర్ట్ నెం. L5581464 ఒరిజినల్‌ను. ది. 01-02-2024న నా ఇంటి నుండి అరండల్‌పేట 9వ లైనుకు జిరాక్సు నిమిత్తం వెళ్ళుచుండగా పోయినది. ఎవరికైన సదరు పాస్‌పోర్ట్ దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

పాస్‌పోర్టు పోయినది

గుంటూరు సిటీ, అమరావతి రోడ్డు, భారత్‌పేట 7వ లైను, పూర్ణిమ రెసిడెన్సీ, ఫ్లాట్ నెం. 501రు కాపురస్తులు గాదె రామకోటిరెడ్డి గారి భార్య గాదె ప్రమీల రాణి (సెల్ : 9440260295). నా పేరిట గల గడువు ముగిసిన పాస్‌పోర్ట్ నెం. L5579827 ఒరిజినల్‌ను. ది. 01-02-2024న నా ఇంటి నుండి అరండల్‌పేట 9వ లైనుకు జిరాక్సు నిమిత్తం వెళ్ళుచుండగా పోయినది. ఎవరికైన సదరు పాస్‌పోర్ట్ దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

పాస్‌పోర్టు పోయినది

గుంటూరు సిటీ, అమరావతి రోడ్డు, భారత్‌పేట 7వ లైను, పూర్ణిమ రెసిడెన్సీ, ఫ్లాట్ నెం. 501రు కాపురస్తులు గాదె రామకోటిరెడ్డి గారి కుమార్తె గాదె రమ్య (సెల్ : 9440260295). నా పేరిట గల గడువు ముగిసిన పాస్‌పోర్ట్ నెం. L5580703 ఒరిజినల్‌ను. ది. 01-02-2024న నా ఇంటి నుండి అరండల్‌పేట 9వ లైనుకు జిరాక్సు నిమిత్తం వెళ్ళుచుండగా పోయినది. ఎవరికైన సదరు పాస్‌పోర్ట్ దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

यूनियन बैंक యూనియన్ బ్యాంక్

కొరిటిపాడు బ్రాంచి : హరిహర మహల్ ఎదురుగా, కొరిటిపాడు, గుంటూరు - 522007

NOTICE UNDER SECTION 13 (2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST

డిమాండ్ నోటీసు

టు : ఋణగ్రహీత (లు) : శ్రీ సందీప్ డేనియల్ మద్దు, తండ్రి : ప్రేమ జ్యోతి బాబు, డి.నెం. 7-6-126, 6వ లైన్, బొంగరాలబీడు, గాంధీ బొమ్మ దగ్గర, గుంటూరు, ఏపి- 522002.
సహ ఋణగ్రహీత : శ్రీ ప్రేమ జ్యోతి బాబు మద్దు, తండ్రి : యం. శామ్యూల్ జాన్, డి.నెం. 7-6-126, 6వ లైన్, బొంగరాలబీడు, గాంధీ బొమ్మ దగ్గర, గుంటూరు, ఏపి- 522002.
కో- అప్లికెంట్స్ / హామీదారు (లు) : శ్రీమతి శాంతి శైలజ రాయ్, భర్త: యం. ప్రేమ జ్యోతి బాబు, డి.నెం. 7-6-126, 6వ లైన్, బొంగరాలబీడు, గాంధీ బొమ్మ దగ్గర, గుంటూరు, ఏపి-522002.

ఫెసిలిటీ / లోన్	లిమిట్స్	సమయం	ది. 29-01-2024 నాటికి బకాయి మొత్తము (రూ.)
EDUCATION LOAN 160830100006588	Rs. 25,00,000/-	2013-2014	Rs. 51,86,148.80/-

ప్రాథమిక హామీ : గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు కార్పొరేషన్ ఏరియా పరిధి, అసెస్ నెం. 47375, వెంగళరావు నగర్, గుంటూరు గ్రామం డి.నెం. 191/1, డోర్ నెం. 7-6-924/ఎ, ఎదురుగా డి.నెం. 7-6-951/1, 2/2 వద్ద ఎకరా 17.16 సెంట్ల విస్తీర్ణంలోని భూమి నందు 345 చ॥గ॥ల స్థలము. హద్దులు : **తూర్పు** : జూపల్లి చిన్న వెంకయ్య గారి ఆస్తి - 40.0 అ॥, **పడమర** : 30 అ॥ రోడ్డు - 40.0 అ॥, **ఉత్తరం** : శ్రీమతి ఉప్పు లక్ష్మి గారి ఆస్తి - 77.9 అ॥, **దక్షిణం** : శ్రీమతి రాచకొండ రమణ గారి ఆస్తి - 76.6 అ॥, పై సరిహద్దుల మధ్య 345 చ॥గ॥లు లేదా 288.47 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. రిజిస్టర్ గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెం. 8554/2001, తేది : 23-10-2001 రాయ్ శాంతి శైలజ గారి పేరిట ఉన్నది.

అమ్మా / అయ్యా,
విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి - నిరర్థక ఆస్తులుగా వర్గీకరణ.
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు ఎడ్యుకేషన్ లోన్ క్రింద మా **కొరిటిపాడు** బ్రాంచి వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమై నందున మీ **ఖాతాను ది. 29-01-2024 న నిరర్థక ఆస్తిగా (NPA)** వర్గీకరించ బడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు మొత్తము పైన తెలుపబడినవి. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి తరుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేదా అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది.
1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.
2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
3) **SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.**

తేది : 30-01-2024 సం/- అధరైజ్డ్ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నవ్య
కుటుంబ కదంబం

డాక్టర్



బ్రెయిన్ ట్యూమర్స్

మెదడు, వెన్నుపాములో ట్యూమర్ల లక్షణాలు వ్యాధి నిర్ధారణను తప్పు దారి పట్టిస్తాయి. దాంతో మొదట్లోనే వాటిని కచ్చితంగా గుర్తించి, చికిత్స అందించడం ఆలస్యమవుతూ ఉంటుంది. ఇలా జరగకుండా ఉండాలంటే ఈ ట్యూమర్ల లక్షణాల పట్ల లోతైన అవగాహన పెంచుకోవాలి.



మెదడు కణితులకు సమర్థమైన చికిత్సలు

వెన్నుపాములో ట్యూమరు వల్ల మూత్రవిసర్జన క్రమం తప్పవచ్చు. మెదడులో కణితుల వల్ల చేతులు, కాళ్లలో నిస్సత్తువ తగ్గవచ్చు. కానీ మనం ఈ లక్షణాలు తలెత్తే అవయవాల్లోనే సమస్య ఉందని భావిస్తాం. సదరు వైద్యులను సంప్రతిస్తూ ఉంటాం. కానీ నిజానికి మెదడు, వెన్నుపాము, ఇతరత్రా నాడీసంబంధ సమస్యలన్నీ ఇతరత్రా శారీరక వ్యవస్థలతో ముడిపడి ఉంటాయి. మెదడు సంబంధ ట్యూమర్లలో మెనింజియోమా, మెటాస్టాసిస్ అనే రెండు రకాల ట్యూమర్లు ప్రధానంగా కనిపిస్తూ ఉంటాయి. ఈ ట్యూమర్లను కేన్సర్ వైద్యులు చికిత్స చేయరు. ఎమ్మారైలో గడ్డ ఉందని కనిపెట్టినప్పుడు న్యూరాలజిస్టుల దగ్గరకే పంపిస్తూ ఉంటారు. అయితే మెదడు లేదా వెన్నుపాములో పెరిగే గడ్డలన్నీ కేన్సర్ గడ్డలే అయి ఉండవలసిన అవసరం లేదు. 12 నుంచి 14 ఏళ్ల లోపు పిల్లల్లో లేదా 55 నుంచి 60 ఏళ్ల పెద్దల్లో బ్రెయిన్ ట్యూమర్లు తలెత్తవచ్చు. పిల్లల్లో పుట్టుకతోనే మెదడు కణాల్లో సమస్యల కారణంగా ట్యూమర్లు తలెత్తితే, పెద్దల్లో మెటాస్టాసిస్‌లు, మెనింజియోమాల తరహా ట్యూమర్లు తలెత్తుతూ ఉంటాయి. మెనింజియోమా బినైన్ ట్యూమరు. అప్పుడప్పుడూ తలనొప్పితో వేధించే ఈ ట్యూమర్లతో ప్రమాదం ఉండదు. అరుదుగా కొందర్లో 70 ఏళ్ల వయసుకు అవే ట్యూమర్లు పెరిగి ఫిట్స్ రావడం, మాట పడిపోవడం లాంటి లక్షణాలు కనిపించవచ్చు. అప్పుడు సర్జరీతో సమస్యను పూర్తిగా సరిదిద్దవచ్చు. ట్యూమర్లలో నాలుగు గ్రేడ్లు ఉంటాయి. మొదటి, రెండవ గ్రేడ్‌కు చెందిన ట్యూమర్లను సర్జరీతో తొలగిస్తే, సమస్య సమసిపోతుంది. కానీ మూడు లేదా నాల్గవ గ్రేడ్‌లో ఉన్న ట్యూమర్లు కేన్సర్ ట్యూమర్లు. సర్జరీ చేసినా ఇవి తిరగబెట్టే ప్రమాదం ఉంటుంది. కాబట్టి సర్జరీ తర్వాత రేడియేషన్, కీమోథెరపీలు అవసరమవుతాయి.

> మూడు లేదా నాల్గవ గ్రేడ్‌లో ఉన్న ట్యూమర్లు కేన్సర్ ట్యూమర్లు. సర్జరీ చేసినా ఇవి తిరగబెట్టే ప్రమాదం ఉంటుంది. కాబట్టి సర్జరీ తర్వాత రేడియేషన్, కీమోథెరపీలు అవసరమవుతాయి.

ఈ లక్షణాల పట్ల అప్రమత్తం

మెదడు ట్యూమర్ల ప్రధాన లక్షణం తలనొప్పి. దీంతో పాటు గడ్డ తలెత్తిన ప్రదేశాన్ని బట్టి లక్షణాలు మారుతూ ఉంటాయి. తలనొప్పి, ఫిట్స్, కాళ్లూ చేతులు మొద్దుబారడం, స్పర్శ కోల్పోవడం ప్రధాన లక్షణాలు. అలాగే...


- **మెదడులోని ఇన్సులార్ ప్రాంతం:** తలనొప్పి, కడుపులో తిప్పడం
- **మెదడు ముందు లేదా మధ్య ప్రాంతం:** జ్ఞాపకశక్తి తగ్గడం, ప్రవర్తనలో మార్పులు, చూపు మందగించడం
- **మెదడు వెనక భాగం:** రుచి, వాసన, స్పర్శలో సమస్యలు తలనొప్పితో పాటు ఇతరత్రా లక్షణాలు కూడా వేధిస్తూ ఉంటే ఆలస్యం చేయకుండా నాడీసంబంధ వైద్యులను కలవాలి.

ఈ పరీక్షలతో...

ఎమ్మారై స్కాన్‌తో నాడీసంబంధ ట్యూమర్లను కచ్చితంగా కనిపెట్టవచ్చు. ఈ స్కాన్‌లోనే యాంజియోగ్రామ్, వీనోగ్రామ్, కాంట్రాస్ట్ స్టడీలను చేపట్టి, ట్యూమర్‌ను కచ్చితంగా అంచనా వేసి, చికిత్సను నిర్ధారించడం జరుగుతుంది.

చికిత్స ఇలా...

క్లిష్టమైన ప్రాంతంలో లేని, రెండు సెంటీమీటర్ల కంటే చిన్న గడ్డలకు సర్జరీ అవసరం ఉండదు. ఫాలోఅప్‌లో గమనించుకుంటూ పెరుగుతుందనుకున్నప్పుడు రేడియేషన్‌తో చికిత్స చేయవచ్చు. క్లిష్టమైన ప్రాంతంలో ఉన్న గడ్డలకు రేడియేషన్‌తో హాని ఎక్కువ కాబట్టి వాటిని సర్జరీ చేసి తొలగించవలసి వస్తుంది. సర్జరీ తర్వాత గడ్డను అనాలసిస్ చేసి, గ్రేడ్‌ను బట్టి రేడియేషన్ లేదా కీమోథెరపీని వైద్యులు సూచిస్తారు. మొదటి రెండు దశల ట్యూమర్లకు, ప్రతి మూడు, ఆరు, 12 నెలలకోసారి ఎమ్మారై చేసుకుంటూ గడ్డను గమనిస్తూ ఉండాలి. పెరుగుతూ ఉంటే సర్జరీ చేయక తప్పదు. మూడు, నాలుగు దశల్లోని ట్యూమర్లను సర్జరీతో తొలగించిన తర్వాత, రేడియేషన్ కూడా అవసరమవుతుంది. తర్వాత కూడా వైద్యులను తరచూ కలుస్తూ ఉండాలి.



> మెదడు సర్జరీపరంగా అత్యాధునిక సాంకేతికతలు అందుబాటులోకొచ్చాయి. వీటితో 80 నుంచి 90% మేరకు విజయవంతమైన ఫలితాలను రాబట్టుకోవచ్చు. ప్రస్తుతం మైక్రోస్కోపిక్ సర్జరీలో భాగంగా ఇమ్యునోఫ్లోరసెంట్ విధానాన్ని అనుసరిస్తూ, రక్తనాళం ద్వారా రంగు పదార్థాన్ని మెదడులోకి పంపించి, ట్యూమర్‌ను స్పష్టంగా చూడగలిగే చికిత్సలు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. న్యూరో మానిటరింగ్ ద్వారా క్లిష్టమైన ప్రదేశాల్లోని గడ్డలను కూడా జాగ్రత్తగా తొలగించే వీలుంది. అలాగే చిన్న ట్యూమర్లను తొలగించే క్యూసా మిషన్లు కూడా ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి. కాబట్టి ఇలాంటి ఆధునిక చికిత్సలతో మెదడులోని ఇతర ప్రాంతాలు దెబ్బతినకుండా ట్యూమర్‌ను సమర్థంగా తొలగించడం వల్ల మరింత మెరుగైన ఫలితాలను సాధించవచ్చు.

డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి
కన్సల్టెంట్ న్యూరో అండ్ స్పైన్ సర్జన్,
మెడికవర్ హాస్పిటల్స్,
హైటెక్ సిటీ, హైదరాబాద్.



మీకు తెలుసా?



బ్రేక్‌ఫాస్ట్ మానేయడం మంచిదే!

రోజు మొత్తంలో అత్యంత ముఖ్యమైన భోజనం, బ్రేక్‌ఫాస్ట్ అని మనం చిన్నప్పటి నుంచీ వింటూ ఉన్నాం. కానీ బ్రేక్‌ఫాస్ట్‌ను స్కిప్ చేయడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయని తాజా అధ్యయనాలు చెప్తున్నాయి.

రాత్రి భోజనం తినడానికీ ఉదయం నిద్ర లేవడానికీ మధ్య ఉండే విరామ సమయంలో మన శరీరం రాత్రి తిన్న భోజనం ద్వారా అందిన క్యాలరీలను ఖర్చు చేసుకుంటుంది. అయితే అదే విరామ సమయాన్ని మరికొంత పొడిగిస్తే, ఖర్చు చేయడానికి సరిపడా క్యాలరీలు లేక మన శరీరం కొవ్వును కరిగించుకోవడం మొదలు పెడుతుంది. అయితే ఆ విరామ సమయంలో ఆకలితో కలిగే పదార్థ వ్యామోహాలు, ఎమోషనల్ ఈటింగ్‌లకు చెక్ పెడుతూ ఉండాలి. దీర్ఘ సమయాల పాటు శరీరానికి ఆహారం అందించకపోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఇవే!

- **వ్యాధుల నుంచి రక్ష:** టైప్2 మధుమేహం, గుండె జబ్బులు, వయసుతో సంబంధం ఉన్న న్యూరోడీజెనరేటివ్ డిజార్డర్లు, ఇన్‌ఫ్లమేటరీ బోవెల్ డిసీజ్, పలు రకాల కేన్సర్ల నుంచి రక్షణ పొందవచ్చు. ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్‌తో అధిక రక్తపోటు అదుపులోకొస్తుంది. విరామ సమయంలో గుండె కొట్టుకునే వేగం తగ్గుతుంది.
- **బరువు తగ్గొచ్చు:** మెటబాలిజంను పెంచడం ద్వారా బరువు తగ్గడం మీ లక్ష్యమైతే, దీనికీ ఉదయం బ్రేక్‌ఫాస్ట్ తినకపోడానికీ ఎటువంటి సంబంధం ఉండదు. ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌తో మెటబాలిజం కిక్‌స్టార్ట్ అవుతుందనేది అపోహ మాత్రమే!
- **శక్తి పెరుగుతుంది:** బ్రేక్‌ఫాస్ట్‌తో అందే క్యాలరీల మీద కోత విధిస్తే, నీరసం బదులుగా శక్తి సమకూరుతుంది. ఇందుకు కారణం శరీరం సురక్షితమైన కీటోజెనిక్ స్థితిలోకి ప్రవేశించడమే!
- **ఆటోఫజీ:** కణాల వ్యర్థాలను శుభ్రం చేసే ప్రక్రియ ఆటోఫజీ. ఈ ప్రక్రియ జరగనప్పుడు పైబడే వయసుతో ముడిపడి ఉండే ఆరోగ్య సమస్యలు మొదలవుతాయి. ఆహారం తీసుకోనప్పుడు, ఆటోఫజీ వల్ల కణ శుభ్రత పెరుగుతుంది.
- **అప్రమత్తత:** ఉదయం బ్రేక్‌ఫాస్ట్ మానేయడం వల్ల మానసిక అప్రమత్తత, ఏకాగ్రతలు పెరుగుతాయి.
- **ఇన్సులిన్ సెన్సిటివిటీ:** ఫాస్టింగ్ గ్లూకోజ్, ఫాస్టింగ్ ఇన్సులిన్, లెప్టిన్‌లు తగ్గి ఫలితంగా ఇన్సులిన్ రెసిస్టెన్స్ కూడా తగ్గుతుంది.
- **ఇన్‌ఫ్లమేషన్:** మధుమేహం, మల్టిపుల్ స్క్లెరోసిస్, ఇన్‌ఫ్లమేటరీ బోవెల్ సిండ్రోమ్‌లతో ముడిపడి ఉండే ఇన్‌ఫ్లమేషన్ ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్‌తో తగ్గుతుంది.

ఈ వ్యాయామంతో గుండె పదిలం

ఫిట్‌నెస్



గుండె వేగం పెంచే వ్యాయామాలతోపాటు గుండెకు విశ్రాంతినిచ్చే వ్యాయామాలు చేయడమూ అవసరమే! నిత్యం శరీరమంతా రక్తాన్ని పంప్ చేస్తూ అలసిపోయే గుండెకు నిద్రలో తప్ప విశ్రాంతి దొరకదు. ఆ భంగిమలో కూడా గుండె మీద అంతో కొంత ఒత్తిడి ఉంటూనే ఉంటుంది. అయితే రక్తప్రసార వేగాన్ని తగ్గించి గుండెకు సాధ్యమైనంత ఎక్కువ విశ్రాంతినిచ్చే భంగిమలూ ఉన్నాయి. వాటితో గుండెకు ఉపశమనం కలుగుతుంది. కాబట్టి ఇదిగో ఈ వ్యాయామం కోసం రోజు మొత్తంలో కనీసం ఐదు నిమిషాలు కేటాయించండి. ఈ వ్యాయామం ఎలా చేయాలంటే?


- గోడకు దగ్గరగా మ్యాట్ వేసుకుని వెల్లకిలా పడుకోవాలి.
- ఇలా పడుకున్నప్పుడు మోకాళ్లను మడిచి, పైకి లేపి, పిరుదులు గోడకు తగిలేలా దగ్గరగా జరగాలి.
- చేతులను వెనక్కి వాల్చేసి, కాళ్లను నెమ్మదిగా నిటారుగా పైకి లేపాలి.
- పైకి లేపిన కాళ్లను గోడకు ఆనించి, బరువును గోడ మీదే వేయాలి.
- ఈ భంగిమలో ఉన్నప్పుడు మనసు ప్రశాంతంగా ఉంచుకుని, ఊపిరి పీల్చుకోవాలి.
- ఆ సమయంలో గుండె వేగం తగ్గడం స్పష్టంగా తెలుస్తుంది.
- ఇలా 5 నిమిషాలపాటు ఉండి నెమ్మదిగా కాళ్లను కిందకి దించి, చేతులు నేల మీద ఉంచి, లేచి నిలబడాలి.

ఆయుర్వేదం

అశ్వగంధతో ఆరోగ్యం

అశ్వగంధ వేరు చూర్ణంతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు దక్కుతాయి. అవేంటంటే...

- **ఒత్తిడి, ఆందోళన దూరం:** ఈ చూర్ణం పాలతో కలిపి తీసుకుంటే ఒత్తిడి తగ్గి చక్కటి నిద్ర పడుతుంది. అంతేకాదు. ఒత్తిడి, ఆందోళనల ప్రభావం మూలంగా తలెత్తే ఆరోగ్య ఇబ్బందులను అధిగమించే శక్తిని సమకూరుస్తుంది.
- **బరువు తగ్గిస్తుంది:** ఇతర బరువు తగ్గించే మందులతో కలిపి ఈ చూర్ణాన్ని వాడితే ప్రభావం ఎక్కువగా ఉంటుంది. స్ట్రెస్ మూలంగా హెచ్చుతగ్గులకు గురయ్యే మెటబాలిజంను సరిచేసే శక్తి ఈ చూర్ణానికి ఉంటుంది. కాబట్టి బరువు తగ్గే వేగం పెరుగుతుంది.



- **మధుమేహం అదుపు:** నోటి మాత్రలకంటే ప్రభావవంతంగా ఈ చూర్ణం రక్తంలోని గ్లూకోజ్ లెవెల్స్‌ను తగిస్తుంది. రక్తంలోని గ్లూకోజ్ లెవెల్స్‌ను సమం చేసి ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతుంది.
- **కేన్సర్ నుంచి రక్షణ:** పెద్దపేగు, రొమ్ములు, ఊపిరితిత్తుల కేన్సర్‌ల నుంచి రక్షణ కల్పిస్తుంది.
- **బొల్లి:** అశ్వగంధ చూర్ణానికి బొల్లి మచ్చలు చక్కగా స్పందిస్తాయి. కెరటోసిస్ అనే చర్మ చికిత్సకు అశ్వగంధ చూర్ణంతో తయారుచేసిన పేస్ట్ వాడతారు. అశ్వగంధ అద్భుతమైన స్కిన్ టోనర్‌గా కూడా పని చేస్తుంది.

వెజైనల్ హెల్త్‌ను పరిరక్షించుకోవడమనేది మహిళల పూర్తి ఆరోగ్యంలో కీలక పాత్ర పోషిస్తుంది. వెజైనా సమస్యలు మహిళలను మానసికంగా శారీరకంగా కుంగదీయడమే కాకుండా, వైవాహిక జీవితంలో ఒత్తిడి, ఆందోళనలకూ లోను చేస్తాయి. కాబట్టి వెజైనల్ హెల్త్ గురించి ప్రతి మహిళా అవగాహన ఏర్పరుచుకోవడం అవసరం.

ఆ ఇబ్బందులు తొలగాలంటే...

విమెన్స్ హెల్త్

వెజైనాకు సంబంధించి స్వల్ప సమస్యలు మొదలు తీవ్రమైన సమస్యల వరకూ ఉంటాయి.

వెజినైటిస్

వెజైనా ఇన్‌ఫ్లమేషన్‌కు గురి కావడమే వెజినైటిస్. సాధారణంగా వెజైనాలో బ్యాక్టీరియా, ఈస్ట్‌ల మధ్య ఆరోగ్యకరమైన సంతులనం ఉంటుంది. ఈ సహజసిద్ధ సంతులనం దెబ్బతిన్నప్పుడు, మహిళలు అసౌకర్యాన్ని ఎదుర్కొంటారు. అలాగే అసాధారణమైన వాసన కూడా మొదలవుతుంది. ఈస్ట్ ఇన్‌ఫెక్షన్ వల్ల కూడా వెజినైటిస్ రావచ్చు. లేదా కొత్త రకాల సబ్బులు, పలు రకాల ఫ్యాబ్రిక్స్‌తో తయారైన లోదుస్తుల వాడకం వల్ల కూడా ఈ సమస్య తలెత్తవచ్చు. నెలసరి తర్వాత కొందర్లో అట్రోఫిక్ వెజినైటిస్ వస్తూ ఉంటుంది. ఈ సమస్యలో వెజైనా పొడిబారడం, ఇన్‌ఫ్లమేషన్‌లు ఉంటాయి.

బ్యాక్టీరియల్ వెజినోసిస్

వెజైనాలో బ్యాక్టీరియా గ్రోత్ పెరిగిపోయినప్పుడు ఈ సమస్య తలెత్తుతుంది. దురద, అసౌకర్యం, దుర్వాసన ఈ సమస్య ప్రధాన లక్షణాలు. ఈ సమస్య లైంగిక వ్యాధులు, హెచ్‌ఐవి సోకే ముప్పును కూడా పెంచుతుంది.

ట్రైకోమోనియాసిస్

ఇదొక లైంగిక వ్యాధి. పరాన్నజీవుల ద్వారా సంక్రమిస్తుంది. వెజైనా ఎర్రబారడం, దురద, మూత్రవిసర్జన సమయంలో అసౌకర్యం, యోని నుంచి స్రావం, దుర్వాసనలు ఉంటాయి.

వల్వోడైనియా

యోని ప్రవేశద్వారం దగ్గర నొప్పి ఈ సమస్య ప్రధాన లక్షణం. మంట, గుచ్చినట్టు అనిపించడం, కందిపోవడం, వాపు లాంటి లక్షణాలు కూడా ఉంటాయి. ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే, లైంగిక కలయిక ఇబ్బందిగా మారి అనవసరపు సమస్యలకు దారి తీస్తుంది.

ఎస్‌టిఐ

లైంగిక వ్యాధులన్నీ యోని ఆరోగ్యాన్ని దెబ్బ తీసేవే! క్లమీడియా, గొనోరియా, జెనైటల్ హెర్పిస్ ప్రధాన లైంగిక వ్యాధులు. జెనైటల్ హెర్పిస్‌లో యోని నుంచి స్రావం, రక్తస్రావం, నొప్పి ఉంటాయి.

పొడిబారడం

యోని పొడిబారడానికి పలు కారణాలుంటాయి. ఈస్ట్రోజన్ హార్మోన్ లోపం, ఒత్తిడి ప్రధాన కారణాలు. అయితే శారీరకంగా కలిసే సమయంలో ఈ సమస్య మరింత ఎక్కువగా ఇబ్బంది పెడుతూ ఉంటుంది.

యోని ఆరోగ్యం కోసం...

- యోని ప్రదేశాన్ని శుభ్రంగా ఉంచుకోవాలి. నీళ్లు, ఘాటైన వాసనలు వెదజల్లని సబ్బును ఉపయోగించి శుభ్రం చేసుకోవాలి.
- శరీరానికి సౌకర్యంగా ఉండే లోదుస్తులు, శానిటరీ న్యాప్కిన్స్ ఎంచుకోవాలి. ధరించే ప్యాంటీ తడిని పీల్చేదై ఉండాలి. రాత్రివేళ ప్యాంటీ ధరించకపోవడమే మేలు. నెలసరి సమయంలో సెంటెడ్ ట్యాంపూన్లు, ప్యాడ్స్, లైనర్స్ వాడకూడదు.
- బిగుతైన దుస్తులు ధరించకూడదు. బిగుతుగా ఉండే జీన్స్, షేప్‌వేర్‌లను ఎక్కువ సమయం పాటు ధరించడం వల్ల వెజైనల్ ఇన్‌ఫెక్షన్స్ పెరుగుతాయి.
- తడిచిన స్విమ్‌వేర్, అండర్‌ప్యాంట్స్ ఎక్కువ సమయం పాటు ధరించి ఉండిపోకూడదు. ఇలా చేస్తే ఈస్ట్ ఇన్‌ఫెక్షన్ సోకే అవకాశాలు పెరుగుతాయి.
- వాష్‌రూమ్‌ను ఉపయోగించిన ప్రతిసారీ వెజైనల్ ఏరియాను పొడిగా తుడుచుకోవాలి. వాష్‌రూమ్ ఉపయోగించిన తర్వాత యోని, మూత్రనాళం, పురీష నాళాల్లో సూక్ష్మజీవులు, ఈస్ట్ పెరిగిపోకుండా ఉండాలంటే యోనిని ముందు నుంచి వెనకకు శుభ్రం చేసుకోవాలి.

చికిత్సలు ఉన్నాయి



తక్కువ పొటెన్సీని కలిగి ఉండే పైపూత స్టిరాయిడ్లు, నోటి ద్వారా వాడుకునే యాంటీబయాటిక్స్, యాంటీ ఫంగల్స్, యాంటీబ్యాక్టీరియల్ లోషన్లు ఉంటాయి. యోని సమస్యలకు సాధారణంగా వైద్యులు క్లోట్రిమజోల్, బ్యూటోకోనజోల్ మందులనే సూచిస్తూ ఉంటారు. క్లిండామైసిన్ లేదా మెట్రోనిడజోల్‌లను బ్యాక్టీరియల్ వెజినైటిస్‌కూ సూచిస్తూ ఉంటారు. అయితే సమస్యను కచ్చితంగా కనిపెట్టి, ప్రభావవంతమైన మందులను వైద్యులే సూచించగలుగుతారు కాబట్టి యోనిలో ఎటువంటి సమస్య తలెత్తినా ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రతించాలి.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

తెనాలి తహసీల్దార్‌గా శ్రీనివాస్‌రెడ్డి


తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి

తెనాలి రూరల్, ఫిబ్రవరి 5: తెనాలి మండల తహసీల్దార్‌గా ఎస్.శ్రీనివాస్‌రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆయన నెల్లూరు జిల్లా ఉదయగిరి తహసీల్దార్‌గా పనిచేశారు. కార్యాలయ సిబ్బంది శ్రీనివాస్‌రెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని రెవెన్యూ సమస్యలను సత్వరం పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తానని తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

కొల్లిపర తహసీల్దార్‌గా శ్రీనివాసులు


తహసీల్దార్ శ్రీనివాసులను సన్మానిస్తున్న అధికారులు

కొల్లిపర, ఫిబ్రవరి 5: కొల్లిపర మండలం తహసీల్దార్‌గా ఎన్.శ్రీనివాసులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరు జిల్లా సైదాపురం మండలం తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న శ్రీనివాసులు కొల్లిపర బదిలీపై వచ్చారు. గతంలో పనిచేసిన కొల్లిపర మండల తహసీల్దార్ నాంచారయ్య తిరుపతి జిల్లా నుంచి బదిలీ అయ్యారు. బదిలీపై వచ్చిన శ్రీనివాసులను ఎఎస్‌వో మనోహర్‌రెడ్డి, ఆర్‌ఐ శ్రీనివాసరావు, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది ఘనంగా సన్మానించారు.

పొన్నూరు తహసీల్దార్‌గా సూర్యనారాయణ సింగ్



తహసీల్దార్ సూర్యనారాయణ సింగ్

పొన్నూరు టౌన్, ఫిబ్రవరి 5: పొన్నూరు తహసీల్దార్‌గా సూర్యనారాయణసింగ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సూర్యనారాయణసింగ్ నెల్లూరు జిల్లా గుడ్లూరు నుంచి బదిలీపై పొన్నూరు వచ్చారు. పొన్నూరు తహసీల్దార్‌గా పనిచేసిన ఎస్.శ్రీకాంత్ ఖేదార్నాద్ ప్రకాశం జిల్లాకు బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సూర్యనారాయణసింగ్‌ను కార్యాలయ సిబ్బంది కలిసి అభినందనలు తెలియజేశారు.


ప్రభుత్వ వైద్యశాల్లో వాల్‌పోస్టర్‌ను ప్రదర్శిస్తున్న ఆర్టీవో, అధికారులు

రహదారి ప్రమాదాలపై వెంటనే స్పందించాలి

● ఆర్టీవో ప్రసాద్

తెనాలి క్రైం, ఫిబ్రవరి 5: రహదారి ప్రమాదాలు చూసిన వెంటనే మానవతా హృదయంతో వెంటనే స్పందించాలని ఆర్టీవో ప్రసాద్ తెలిపారు. ఈ నెల 19వరకు నిర్వహించనున్న 35వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు సందర్భంగా సోమవారం ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలల్లో రహదారుల ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీవో మాట్లాడుతూ రహదారి ప్రమాదాలు జరిగిన వెంటనే సంబంధిత సమాచారాన్ని 108కు, దగ్గరలోని పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. దీనివలన బాధితులకు సకాలంలో చికిత్స అంది ప్రాణాపాయ స్థితినుంచి బాధితుడు బయటపడే అవకాశం ఉంటుందన్నారు. క్షతగాత్రులకు సాయం అందించిన వ్యక్తికి చట్టపరంగా ఎలాంటి ఇబ్బందులు ఉండవని వీరికి ప్రభుత్వం ప్రోత్సాహక బహుమతులు కూడా అందిస్తుందని ఆర్టీవో తెలిపారు. ప్రమాద సమయంలో మొదటి గంటలో వైద్యసాయం అందకపోవడం వల్ల ప్రమాదానికి గురైన వారిలో సగంమంది వరకు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఎవరైనా చూసిన వెంటనే వారి ప్రాణాలు కాపాడి ప్రాణదాత కావాలని ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో మోటారు తనిఖీ అధికారులు రాఘవరావు, ఎన్.గోపాల్, మధుసూధనరావు, సిబ్బంది పాల్గొన్నారు.

8న పీసీసీ అధ్యక్షురాలు షర్మిల పర్యటన

● కొలకలూరులో రచ్చబండ

తెనాలి అర్బన్, ఫిబ్రవరి 5: ఈనెల 8న పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి నియోజకవర్గ పర్యటనకు రానున్నారని కాంగ్రెస్ కన్వీనర్ డాక్టర్ చందు సాంబశివుడు తెలిపారు. మారీసుపేటలోని పార్టీ కార్యాలయంలో సోమవారం విలేఖరులతో మాట్లాడుతూ రూరల్ మండలంలోని కొలకలూరులో రచ్చబండ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వారిలో భరోసాను నింపేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలం చెందిందని, కనీసం ఒక్క అభివృద్ధి కార్యక్రమాన్ని కూడా చేపట్టలేకపోయిందని విమర్శించారు. రాజధానికోసం 30వేల ఎకరాలు ఇస్తే అభివృద్ధి చేయలేకపోగా మూడు రాజధానుల పేరుతో కాలయాపన చేశారని, కేంద్రం నుంచి హోదాగాని, అభివృద్ధికి నిధులు గాని, రైల్వే జోనుగాని, సాధించలేకపోయారని ఎద్దేవా చేశారు. రైల్వేజోన్ కోసం భూములు అడిగినా కూడా ఇవ్వలేని పరిస్థితి కల్పించడం శోచనీయమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ వైభవం మొదలైందని, కొద్దికాలంలోనే షర్మిల నాయకత్వంలో పూర్వస్థితికి చేరుకుంటుందని, నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు పెద్దఎత్తున కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. పార్టీ నాయకులు పొన్నూరు శశి, బుల్లియ్య, సాంబయ్య శివన్నారాయణ, అయ్యప్ప, సుబ్బారావు, స్టీవెన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహితా కళాశాల విద్యార్థుల ఫేర్‌వెల్

తెనాలి అర్బన్, ఫిబ్రవరి 5: మహితా జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఫేర్‌వెల్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎన్జీవో కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్ రాజశేఖర్, స్వరూప్‌లను విద్యార్థులు సన్మానించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతి కార్యక్రమాలతో సందడి చేశారు. షారోన్ స్కూల్ డైరెక్టర్ బెనర్జీ, సిద్ధార్థ స్కూల్ ప్రిన్సిపాల్ రోషన్, ఆదర్శ స్కూల్ డైరెక్టర్ వరుణ్‌లు ప్రసంగించారు.

షర్మిలకు భద్రత పెంచాలంటూ కాంగ్రెస్ నేతల నిరసన

గుంటూరు, ఫిబ్రవరి 5: ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై సోషల్ మీడియాలో పెట్టిన అనుచిత పోస్టులకు నిరసనగా కాంగ్రెస్ నేతలు ధర్నా చేశారు. హిమనీ సెంటర్‌లోని మహాత్మాగాంధీ విగ్రహం ఎదుట ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు లింగంశెట్టి ఈశ్వరరావు, నగర అధ్యక్షుడు షేక్ ఉస్మాన్, ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, ఉడా మాజీ ఛైర్మన్ వణుకూరి శ్రీనివాసరెడ్డి తదితరులు ధర్నా చేశారు.

తైక్వాండోలో వినయ్‌కు స్వర్ణ పతకం


తైక్వాండోలో స్వర్ణ పతకం సాధించిన వినయ్‌తో గౌరవ అధ్యక్షుడు చంద్రమౌళి, కోచ్ నాగరాజు

తెనాలి, మారీసుపేట ఫిబ్రవరి 5: స్థానిక చెంచుపేటలోని యూనిక్ తైక్వాండో అకాడమీలో సోమవారం తైక్వాండో పోటీలలో స్వర్ణ పతకం సాధించిన కంభం వినయ్‌ని అకాడమీ గౌరవాధ్యక్షుడు అంది బాలచంద్ర మౌళి అభినందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విజ్ఞాన్ యూనివర్సిటీలో 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు జరిగిన విజ్ఞాన్ మహోత్సవ్‌లో నేషనల్ లెవెల్ యూత్ ఫెస్టివల్ క్రీడలను నిర్వహించారన్నారు. తైక్వాండో పోటీలలో అండర్ 68కేజీల విభాగంలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి తమ అకాడమీ విద్యార్థి కంభం విజయ్ స్వర్ణ పతకాన్ని సాధించాడని అన్నారు. అకాడమీ డైరెక్టర్, కోచ్ బట్టు నాగరాజు మాట్లాడుతూ వినయ్ మరిన్ని పోటీలలో పాల్గొని స్వర్ణ పతకాలను సాధించాలన్నారు.

రేపు నెహ్రూ నికేతన్ స్వర్ణోత్సవాలు

తెనాలి అర్బన్, ఫిబ్రవరి 5: బోసురోడ్డులోని నెహ్రూనికేతన్ స్కూల్ రెండు రోజుల స్వర్ణోత్సవ వేడుకలు బుధవారం ప్రారంభమవుతాయని స్కూల్ ఎండీ మురళీకాంత్ తెలిపారు. సోమవారం విలేఖరులతో మాట్లాడుతూ స్కూల్ స్థాపించి 50సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 1973లో స్కూల్‌ను దాసరి ప్రకాశరావు, రంగలక్ష్మీ దంపతులు ప్రారంభించారనినేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా స్కూల్‌ను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలను తల్లిదండ్రులు జయప్రదం చేయాలని కోరారు.

ఆయుర్వేద వైద్యశాలలో నిలిచిన సేవలు

- కొలకలూరు వైద్యశాలకు దశాబ్దాల చరిత్ర
- స్వాతంత్ర్యం రాకముందు నుంచే వైద్యసేవలు
- భవనం శిథిలావస్థకు చేరినా కొనసాగిన వైద్యం
- సిబ్బంది బదిలీలతో గత 15 రోజుల నుంచి నిలిచిన వైద్య సేవలు
- ఆసుపత్రి సేవలు కొనసాగించాలని పలువురి వినతి


కొలకలూరులోని ఆయుర్వేద వైద్యశాల


వైద్యశాలలో పెంకులు రాలిపోయి ప్రమాదకరంగా ఉన్న పైకప్పు

తెనాలి రూరల్, ఫిబ్రవరి 5: దశాబ్దాల చరిత్ర ఉన్న ఆయుర్వేద వైద్యశాల అది.. తరతరాల నుంచి ఎందరో అనారోగ్య సమస్యలతో ఉన్నవారికి మంచి వైద్యం అందించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దిన కీర్తి ఆ ఆసుపత్రి సొంతం చేసుకుంది. మండలంలోని కొలకలూరు గ్రామంలో 1945వ సంవత్సరంలో 10సెంట్ల విశాల స్థలంలో పెంకులతో ఆయుర్వేద ఆసుపత్రిని నిర్మించారు. ఆ వైద్యశాల్లో డాక్టర్‌తోపాటు సిబ్బందిని కూడా నియమించారు. అప్పట్లో ఆయుర్వేద వైద్యం ప్రసిద్ధి. చిన్నపాటి అనారోగ్య సృస్యలు ఉత్పన్నమైతే వెంటనే కొలకలూరు వైద్యశాలకు వచ్చి వైద్యం సేవలు అందుకునేవారు. అదే ఆనవాయితీ కొలకలూరు గ్రామంలో కొనసాగుతూనే వచ్చింది. ఐతే గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలోని ఆయుర్వేద వైద్యశాల భవనం శిథిలావస్థకు చేరింది. దీనిపై గ్రామస్థులు పలు మార్లు రాజకీయ నాయకులకు, సంబంధిత అధికారులకు నూతన భవనం నిర్మించి పూర్వీకుల నుంచి తమకు అందుతున్న ఆయుర్వేద వైద్యశాల సేవలను కొనసాగేలా చూడాలని వినతిపత్రాలు అందించారు. నూతన భవనాన్ని నిర్మించి వైద్యసేవలు కొనసాగిస్తామని హామీలను సైతం ఇచ్చారు. దీంతో మరి కొన్నిరోజుల్లో గ్రామంలో శిథిలావస్థలో ఉన్న వైద్యశాల నూతన హంగులతో మంచి వైద్యం అందించనున్నదని సంతోషంతో వేచి చూశారు. అయితే ఎవ్వరూ ఊహించని విధంగా వైద్యశాల సేవలు నిలుపుదల అయ్యాయి. ఆ గ్రామంలోని వైద్యశాల్లో పనిచేసే వైద్యురాలిని మరో గ్రామానికి, సహాయకుడిని సైతం ఇంకో గ్రామానికి మార్చారు. దీంతో వైద్యశాలకు తాళం పడింది. ఆయుర్వేద వైద్యశాల సేవలకు వచ్చే రోగులకు తాళం వేసి ఉండటంతో సెలవలో ఉండి ఉంటారని భావించారు. రోజులు గడుస్తున్నా తాళాలు తీయకపోవడంతో ప్రజలకు ఇప్పుడిప్పుడే వైద్యశాల సేవలు నిలిచిపోయాయన్న విషయం బోధపడుతోంది. కేవలం సోమవారం మాత్రమే వైద్యురాలు ఒక్కరు వచ్చి తాళాలు తీసి ఆ సమయంలో వచ్చేవారికి మాత్రం వైద్యం అందించి ఆయుర్వేద మందులు ఇస్తున్నారని గ్రామస్థులు చెబుతున్నారు కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో గ్రామంలోని ఆయుర్వేద వైద్యశాల ప్రజలకు భరోసా కల్పిస్తూ మందులు పంపిణీచేసి ఆ మహమ్మారి బారిన పడకుండా కాపాడింది. తమ గ్రామానికి ఆయుర్వేద వైద్యశాల సంజీవని వంటిదని వైద్యశాల సేవలు పొందేవారు చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఆయుర్వేద వైద్యశాలలను ప్రజలకు చేరువచేస్తావని చెబుతుంటే రాష్ట్రంలో మాత్రం ఉన్న వైద్యశాలలను తొలగించేలా చర్యలు జరుగుతున్నాయన్న ఆరోపణలు కూడా పలువురి నుంచి వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు చొరవచూపి తమ గ్రామంలో శాథిలావస్థలో ఉన్న వైద్యశాల స్థానంలో నూతన భవనాన్ని నిర్మించి వైద్యసేవలు కొనసాగేలా చూడాలని ఆ గ్రామస్థులతోపాటు పరిసర గ్రామ ప్రజలు కోరుతున్నారు.

పెదకాకానిలో నిలిచిపోయిన రిజిస్ట్రేషన్లు

- సర్వర్ పనిచేయక విసిగిపోతున్న ప్రజలు
- రోజంతా వేచి చూసినా రెండే రిజిస్ట్రేషన్లు
- ప్రభుత్వ నిర్లక్ష్యంపై ప్రజల్లో ఆగ్రహం


పెదకాకాని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట పడిగాపులు కాస్తున్న ప్రజలు

పెదకాకాని, ఫిబ్రవరి 5: రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో ప్రజలంతా విసిగిపోతున్నారు.. సోమవారం పెదకాకాని సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో సర్వర్లు సక్రమంగా పనిచేయట్లేదని రిజిస్ట్రేషన్‌లను నిలిపివేశారు. దీంతో రిజిస్ట్రేషన్ కోసం సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నారు. రోజంతా ఆఫీస్ ఎదుట పడిగాపులు కాసినప్పటికీ కేవలం రెండు రిజిస్ట్రేషన్ జరిగాయి... దీంతో సుమారు వందమందికి పైగా రిజిస్ట్రేషన్ల కోసం వచ్చినవారు తీవ్ర నిరాశ చెందారు. రిజిస్ట్రేషన్లు జరగకపోవడంతో కార్యాలయం ఎదుట బయట గుంపులుగా చేరారు. ఎప్పుడైనా రిజిస్ట్రేషన్ జరగకపోతాయన్నట్టుగా ఎదురుచూస్తున్నారు.. సాయంత్రం వరకు అదేవిధంగా ఎదురుచూసినప్పటికీ రిజిస్ట్రేషన్ కాకపోవడంతో నిరాశతో ఇంటికి వెళ్లారు. ప్రభుత్వం ఇంత చేతగానితనంగా వ్యవహరిస్తోందంటూ అనేకమంది ఆగ్రహం వ్యక్తంచేశారు. డబ్బులు చెల్లించిన తర్వాత ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ కావడం లేదంటే ఏం చేయాలంటూ అధికారులను నిలదీశారు. రోజంతా కూడా కేవలం రెండు రిజిస్ట్రేషన్ మాత్రం జరిగాయి. దీంతో ప్రభుత్వ పనితీరుపై ప్రజలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. ఈ విధంగా ఎన్నిరోజులు కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటారని ప్రజలు రిజిస్ట్రేషన్ కార్యాలయం సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. వారు సరైన సమాధానం చెప్పకపోవటంతో ప్రభుత్వ తీరును దుమ్మెత్తిపోస్తున్నారు.


ప్రవచనకర్త వెంకటేశ్వరరావును సత్కరిస్తున్న నిర్వాహక కమిటీ సభ్యులు

ముగిసిన సుందరకాండ పారాయణం

తెనాలి రూరల్, ఫిబ్రవరి 5: మండలంలోని ఖాజీపేటలో కొలువుదీరి ఉన్న అభయాంజనేయ స్వామివారి ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న సుందరకాండ పారాయణం ఆదివారం రాత్రితో ముగిసింది. ఈ సందర్భంగా 300 హనుమాన్ చాలీసా పారాయణ పుస్తకాలను కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు ఉచితంగా పంపిణీ చేశారు. సుందరకాండ పారాయణం చేసిన వాస్తు జ్యోతిష్యసిద్ధాంతి అప్పికట్ల వెంకటేశ్వరరావును మణికంఠ అభయాంజనేయ స్వామి వారి భక్త బృందం వద్దినీడి వెంకయ్య గురుస్వామి, శిష్యబృందం కలిసి ఘనంగా సత్కరించారు.

మిర్యాలగూడ మీదుగా

హైదరాబాద్‌కు ఆర్టీసీ కొత్త సర్వీసు

గుంటూరు, ఫిబ్రవరి 5: గుంటూరు నుంచి వయా మిర్యాలగూడ మీదుగా హైదరాబాద్‌కు ప్రతిరోజు తెల్లవారుజామున 5.30 గంటల నుంచి సూపర్ లగ్జరీ పుష్‌బ్యాక్ సీటింగ్ (2-2) స్పెషల్ సర్వీసు నడపనున్నట్లు గుంటూరు-2 డిపో మేనేజర్ అబ్దుల్‌సలామ్ ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరులో తెల్లవారుజామున 5.30 గంటలకు బయల్దేరి సత్తెనపల్లి, పిడుగురాళ్ళ, దాచేపల్లి, మిర్యాలగూడ మీదుగా 12.15 గంటలకు హైదరాబాద్ చేరుతుందన్నారు. తిరిగి హైదరాబాద్‌లో మధ్యాహ్నం 2 గంటలకు బయల్దేరి రాత్రి 8 గంటలకు గుంటూరు బస్టాండ్‌కు చేరుకుంటుందన్నారు.

అన్న క్యాంటీన్‌లకు దాతల సహకారం

తెనాలి, మారీసుపేట ఫిబ్రవరి 5: పట్టణంలో మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పేదప్రజల కోసం నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్‌లకు దాతల సహకారం అభినందనీయమని టీడీపీ నాయకుడు, క్యాంటీన్ నిర్వాహక సభ్యుడు అక్కిశెట్టి వెంకటేశ్వరావు అన్నారు. స్థానిక మార్కెట్ సెంటరులోని అన్న క్యాంటీన్‌లో సోమవారం ఆరకట్ల ఆంజనేయులు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో పేదలకు అన్నదానం చేశారు. శివాజీ చౌక్‌లో అన్నక్యాంటీన్‌లో ఆలపాటి రాజా దంపతుల సహకారంతో పేదలకు ఆహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సోమవరపు సాంబశివరావు, గోగినేని రమేష్, క్రొత్తపల్లి రమేష్, ముళ్ళపూడి వెంకట్, మాదల కోటేశ్వరరావు, వెనిగళ్ళ శివప్రసాద్, గుమ్మడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


ఆహారం పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

29 వరకు కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

గుంటూరు (మెడికల్) ఫిబ్రవరి 5: వరల్డ్ కేన్సర్ డేను పురస్కరించుకొని ఫిబ్రవరి 5 నుంచి 29వ తేదీ వరకు లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ స్పెషల్ క్లినిక్ ప్రాంగణంలో ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు లలితా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పీవీ రాఘవశర్మ తెలిపారు. ఈ క్యాంపులో ఉచిత ఆంకాలజీ కన్సల్టేషన్, ఇసీజీ, బీపీ, షుగర్ పరీక్షలు అల్ట్రాసౌండ్ బ్రెస్ట్, ప్యాప్‌స్మియర్ టెస్ట్, ఛాతి ఎక్స్‌రే, బీఎంఐ, డైట్ కౌన్సెలింగ్ సేవలు అందిస్తున్నట్లు వివరించారు. వంశపారంపర్యంగా కేన్సర్ ఉన్న వారు, ధూమపానం అలవాటు ఉండీ శరీరంలో ఎక్కడైనా కణుతులు ఉన్న వారు, కారణం లేకుండా బరువు తగ్గుతున్న వారు, ఆకలి లేకపోవడం, మలబద్ధకం, తరచూ విరోచనాలు కావడం, మలంలో, మూత్రంలో రక్తం రావడం, దీర్ఘకాలికంగా దగ్గు ఉండటం, గొంతు బొంగురుపోవడం, రొమ్ములో గడ్డలు, మాననిపుండ్లు వంటి లక్షణాలు ఉన్నవారు ఈ క్యాంపులో వైద్యపరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ రాఘవశర్మ సూచించారు.


గరికపాటి రాజారావుకు నివాళి అర్పిస్తున్న ప్రజా నాట్యమండలి సభ్యులు

డాక్టర్ గరికపాటి రాజారావుకు ఘన నివాళి

పొన్నూరు టౌన్, ఫిబ్రవరి 5: డాక్టర్ గరికపాటి రాజారావు జయంతిని సోమవారం ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి ఘనంగా నిర్వహించింది. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో గరికపాటి రాజారావు సంతాప సభ నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు మాట్లాడుతూ సినీనటులు అల్లు రామలింగయ్య, జమున, మిక్కిలినేని, పెరుమాళ్ళ, కాకరాల వంటి ఎందరో కళాకారులను రాజారావు చిత్రపరిశ్రమకు పరిచయం చేసి నటులుగా తీర్చిదిద్దారని కొనియాడారు. డాక్టర్ గరికపాటి రాజారావు ప్రజా నాట్యమండలికి, చిత్రపరిశ్రమకు చేసిన సేవలను మననం చేసుకున్నారు. కార్యక్రమంలో గేయ రచయిత దేవరకొండ శ్రీనివాస్, కళాకారులు ఉమామహేశ్వరరావు, కరిముల్లా, సురేష్, వనిత, లక్ష్మీ, సంధ్య, జూటూరి మంగ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఎఫ్‌ఆర్‌వోకి 5 శాతం పెన్షన్ కోత

● స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఉత్తర్వుల జారీ

గుంటూరు, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): అటవీ శాఖ గుంటూరు రేంజ్‌లో ఫారెస్టు రేంజ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన జీ వెంకటేశ్వరరావుకు 5శాతం పెన్షన్‌ని ఐదేళ్ల పాటు ప్రభుత్వం కోత విధించింది. ఈ మేరకు సోమవారం ఆ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. వెంకటేశ్వరరావు ఎఫ్‌ఆర్‌వోగా విధులు నిర్వహించిన సందర్భంలో నకరికల్లు సెక్షన్‌లో నిర్లక్ష్యం వహించారు. దాంతో అటవీ భూమి ఆక్రమణకు గురికావడంతో పాటు బోర్‌వెల్ కూడా తవ్వారని ఆయనపై అభియోగాలు నమోదయ్యాయి. వాటిని విచారణ జరిపిన అటవీశాఖ వాస్తవమేనని నిర్ధారించింది. వెంకటేశ్వరరావు వివరణ తీసుకొని ఐదుశాతం పెన్షన్‌ని ఐదు సంవత్సరాల పాటు కోత పెడుతూ చర్యలు తీసుకొంది.

ప్రజా కళాకారుడు బుర్ర కథ పితామహుడు నాజర్

గుంటూరు, ఫిబ్రవరి 5: బుర్ర కథ పితామహుడు, నటుడు, రచయిత, ప్రజా కళాకారుడుగా పద్మశ్రీ నాజర్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ప్రజానాట్య మండలి జాతీయ కార్యదర్శి గని పేర్కొన్నారు. అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో సోమవారం బుర్రకథ పితామహుడు నాజర్ జయంతి కార్యక్రమం జరిగింది.

మృతుడికి నరేంద్ర నివాళి


మృతుడికి నివాళి అర్పిస్తున్న ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్

పొన్నూరు టౌన్, ఫిబ్రవరి 5: పట్టణంలోని 7వ వార్డుకు చెందిన నాగిపోగు ప్రేమ్ కుమార్ సోమవారం అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ప్రేమ్‌కుమార్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రేమ్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.

మద్యం విక్రేత అరెస్టు

పొన్నూరు టౌన్, ఫిబ్రవరి 5: పట్టణంలో 4వ వార్డులో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న మహిళను అర్బన్ పోలీసులు సోమవారం అరెస్టుచేశారు. అర్బన్ పోలీసు కథనం ప్రకారం 4వ వార్డు ఎరుకల వార్డుకు చెందిన తాడిశెట్టి ధనలక్ష్మి మద్యం విక్రయిస్తుందనే సమాచారం తెలుసుకొని సోదాలు నిర్వహించగా ఆమె వద్ద 7 మద్యం క్వాటర్ బాటిళ్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.


కరాటేలో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రముఖులు

కరాటేలో పొన్నూరు విద్యార్థులకు 13 బంగారు పతకాలు

పొన్నూరు టౌన్, ఫిబ్రవరి 5: పొన్నూరు వైఎస్ఆర్ కరాటే డోజో క్రీడాకారులు 13 బంగారు పతకాలు సాధించినట్లు కరాటే మాస్టార్ షేక్ మస్తాన్ తెలిపారు. బంగారు పతకాలు సాధించిన క్రీడాకారుల అభినందన కార్యక్రమం సోమవారం జరిగింది. తహసీల్దార్ సూర్యనారాయణ సింగ్ క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల బాపట్లలో స్పోర్ట్స్ కరాటే ఆంధ్రప్రదేశ్ నిర్వహించిన అంతరాష్ట్ర కరాటే పోటీలలో అండర్ 17, 14, 12 వెయిట్ క్యాటగిరిలో తొండేపు సాయి లోకేష్, షేక్ స్వహాయిల్, మహేష్, సాజిత్ హాసన్, చరణ్ ధనుంజయ, రేవంత్, రిషిక్, మానుకొండ యోగేష్, అక్షర్, షేక్ మహ్మద్ అదీల్ అనే క్రీడాకారులు కటా, కుమితే, టీమ్ కటా విభాగాలో 13 గోల్డ్ మెడల్స్ సాధించారు. దేవరకొండ సాయి సంతోష్, సోహైల్, సోఫియా, శ్రీనిధి, గంగోత్రి, లోకేష్, భాను, తొండేపు సాయి లక్ష్మీ, పఠాన్ సందాని, రీహాన్ సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ఈ క్రీడాకారులను తహసీల్దార్, పట్టణ ప్రముఖులు కరాటే స్కూల్ నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు.


పాత పెన్షన్ పునరుద్ధరణ కావాలంటూ గోడపత్రికలను విడుదల చేస్తున్న యూటీఎఫ్ నాయకులు

పాత పెన్షన్ పునరుద్ధరణ రాజకీయ ఎజెండా కావాలి

● యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ మల్లేశ్వరరావు

కొల్లిపర, ఫిబ్రవరి 5: పాత పెన్షన్ పునరుద్ధరణ రాజకీయ ఎజెండా కావాలని యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ టి.మల్లేశ్వరరావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని అన్నవరంలంకలో యూటీఎఫ్ నాయకులు సీపీఎస్ రద్దుచేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ దశల వారీగా చేపట్టిన ఆందోళనలో భాగంగా గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మల్లేశ్వరరావు మాట్లాడుతూ ఓట్‌ఫర్ ఓపీఎస్ అనే నినాదంతో రానున్న ఎన్నికల్లో పాత పెన్షన్ పునరుద్ధరణ రాజకీయం ఎజెండా కావాలన్నారు. అన్ని రాజకీయ పక్షాలు తమ వైఖరిని స్పష్టం చేయాలన్నారు. యూటీఎఫ్ మండల కార్యదర్శి కె.హనుమంతరావు మాట్లాడుతూ రానున్న కాలంలో ఓపీఎస్ సాధనే లక్ష్యంగా పోరాటం కొనసాగించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు జి.కిరణ్, కె.శ్యామ్‌కుమార్, పీఎస్ ఖాన్, బి.శ్రీనివాసరావునాయక్, పి.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.